కర్నూలు । నంద్యాల
వార్త
28 సెప్టెంబర్, 2024 శనివారం పేజీలు 4

# ఓటర్ల జాబితా సవరణలో ఎన్నికల కమిషన్ గైడ్‌లైన్స్ కచ్చితంగా పాటించాలి

- పరిష్కరించే ప్రతి ధరఖాస్తుకు రికార్డు మెయింటెన్స్ చేయాలి : జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా

కర్నూలు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:
ఓటర్ల జాబితా సవరణలో ఎన్నికల కమిషన్ గైడ్‌లైన్స్ ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా ఈఆర్వోలను అదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన ఫ్రెన్స్ హాల్‌లో స్పెషల్ సమ్మరీ రివిజన్-2025 అంశంపై ఈఆర్వోలు, ఏఈఆర్వోలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టరు సమావేశం నిర్వహించారు. ఈసందర భంగా కలెక్టరు మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణలో భాగంగా ఆగష్టు 20వ తేది నుండి అక్టోబర్ 18వ తేది వరకు ప్రీ రివిజన్ కార్యక్రమాలు జరుగుతున్నాయని ఇందులో భాగంగా బూత్ లెవెల్ అధికారుల ద్వారా ఇంటింటి సర్వే పోలింగ్‌స్టేషన్ల రేషనలైజేషన్, ఫోటోగ్రాఫిక్, డెమో గ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్‌ను తీసివేయడం లాంటి ప్రక్రియలు జరుగుతున్నాయన్నారు. ఇంటింటి సర్వే ప్రక్రియ 99 శాతం పూర్తి అయిందని తెలిపారు. మిగిలిన ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టరు అధికారులను అదేశించారు. అక్టోబరు 29 నాటికి డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ ప్రచురించడం జరుగుతుందని డ్రాఫ్టరోల్‌కు సంబంధించిన రోల్ అబ్జెక్షన్లు ఏమైనా ఉంటే అక్టోబరు 29 నుంచి నవంబరు 28 వరకు సమయం ఉంటుందన్నారు. పాణ్యం ఈఆర్వో, జాయింట్ కలెక్టరు బి నవ్య మాట్లాడుతూ పాణ్యం నియోజకవర్గానికి సంబంధించి కొత్తగా 15 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు పంపడం జరిగిందని ఎన్నికల సమయంలో సంబంధిత పోలింగ్ కేంద్రాలను అక్సిలరీ పోలింగ్ కేంద్రాల కింద ఏర్పాటు చేయడం జరిగిందని ఎన్నికల కమిషన్ గైడ్‌లైన్స్ ప్రకారం 1500 మంది కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉన్నందున ప్రస్తుతం వాటిని కొత్త పోలింగ్ కేంద్రాలుగా ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు పంపడం జరిగిందని కలెక్టరుకు వివరించారు. కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టరు, ఆదోని అసెంబ్లీ ఈఆర్వో మౌర్య భరద్వాజ్, ఈఆర్వో రవీంద్రబాబు, పత్తికొండ అసెంబ్లీ ఈఆర్వో రామలక్ష్మీ, కోడుమూరు అసెంబ్లీ ఈఆర్వో శేషిరెడ్డి, ఎమ్మిగనూరు, ఆలూరు, మంత్రాలయం ఈఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భయపడవద్దు : మంత్రి బీసీ

- బొల్లలేరు డ్రైన్‌ను పూర్వస్థితికి తీసుకువస్తా
- అవుకు రిజర్వాయర్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టరు

అవుకు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:
గత రెండు మూడు రోజులుగా అవుకు మండల ప్రజలు భయాందోళన చెందుతున్న విషయం తెలుసుకున్న ఏపీ రాష్ట్ర రోడ్లు భవన నిర్మాణశాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మరియు జిల్లా కలెక్టరు రాజకుమరి శుక్రవారం అవుకు రిజర్వాయర్‌ను పరిశీలించారు. అనంతరం అధికారులు సిఈ సబీర్‌బాష మరియు ఎస్ఈ వరప్రసాద్‌లను ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అదేశాల మేరకు అవుకు రిజార్వాయర్‌కు సెంట్రల్ సేఫ్టి సెక్యూరిటి భద్రత కల్పిస్తుందని ఆయన తెలిపారు. అదేవిధంగా గొల్లలేరు డ్రైన్‌ను పరిశీలించి విజయవాడలో జరిగిన సంఘటన పునరావృతం కాకుండా ఉండాలంటే డ్రైన్‌ను పూర్వస్థితికి తీసుకువస్తానని ఆయన హామి ఇచ్చారు. అదేవిధంగా సంబంధిత అధికారులకు అదేశాలు జారీచేశారు. రిజర్వాయర్‌పై నివేదిక తయారుచేసి నెలలోపల చర్యలు తీసుకుంటామని ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు చల్లా విజయభాస్కర్‌రెడ్డి, కాట్రెడ్డి మల్లిఖార్జునరెడ్డి, ఉగ్రసేనా రెడ్డి, ఎస్ వెంకటరమణ నాయక్, మిద్దె ప్రసాద్, దంతెల రమణ, తిక్కన్న సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# అయోమయం (ఆదోని) రాజకీయం..!

- శాసించిన రాజకీయం యాచించే పరిస్థితి..
- ఓడిన బాధలో ఒక పార్టీ..
- గెలిచినా.. గుర్తింపు లేక ఒక పార్టీ..




రాజకీయం ఒక చదరంగం. ముందు చూపు లేకుండ ఒక్క తప్పటడుగు వేసినా రాజకీయ భవిష్యత్తు ఇక ఉండదన్న మాటలు అతిశయోక్తి కాదు. తలపండిన రాజకీయ నాయకులను కూడా తలదన్నే రాజకీయ కుట్రలు,కుతంత్రాలు చేస్తున్న కాలం ఇది. నమ్మకానికన్నా.. అమ్మకానికి.. ఎక్కువగా శ్రద్ధ చూపే రాజకీయ నాయకుల కాలమిది. అతిగా ఆశపడితే అంధపాతాళానికి తొక్కే ప్రజాస్వామ్యమిది. జాగ్రత్త పడకపోతే ఒకప్పుడు శాసించిన రాజకీయం యాచించే పరిస్థితి వస్తుంది. రాజకీయం అంటేనే ఒక పద్మవ్యూహం దారి తెలిసిన వారు తెలివితో బయటపడతాడు.. దారి తెలియని వారు ఇరుకునపడతారు. ఇదే తరహాలో ఆదోని నియోజకవర్గ రాజకీయం నడుస్తుంది

ఆదోని అర్బన్, సెప్టెంబరు 27,ప్రభాతవార్త
ఎన్నో ఏళ్లుగా ఇద్దరే నాయకులు వేర్వేరు పార్టీలు అయినా వారి రాజకీయమే నడిచింది. అయితే ఉన్నట్టుండి 2024లో జరిగిన ఎన్నికల్లో ఆదోని నియోజకవర్గం కూటమిలో భాగంగా బిజెపికి కేటాయించడంతో తెలుగుదేశం పార్టీ అయోమయంలో పడింది. జనసేన పార్టీ ఏమి చేయాలో తెలియక అధిష్టానం చెప్పిన విధంగా కూటమి సభ్యుడైన ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతు తెలిపి ప్రచారంలో పాల్గొని వారి గెలుపుకు పూర్తి సహకారం అందించారు. ఇదిలా ఉండగా వైసిపి పార్టీకి సంబంధించి అప్పుడున్న ఎమ్మెల్యేకి మరల ఆ పార్టీ టికెట్ ప్రకటించింది. అయితే ఎవరో తెలియని కొత్త వ్యక్తికి ఎవరు ఓట్లు వేయరని తామే మరల ఎమ్మెల్యే అవుతామనే ధీమాతో ఎదుటి వ్యక్తిని అంచనా వేయడంలో ఆ పార్టీ విఫలమైందని చెప్పవచ్చు. బిజెపి అభ్యర్థి సోషల్ మీడియాను ఉపయోగించుకుని తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. వచ్చిన 26రోజుల్లోనే ప్రజల్లోకి పూర్తిస్థాయిలో ఆ అభ్యర్థి వెళ్లాడనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రచారంలో దూకుడు పెంచి ప్రత్యర్థులను ఇరకాటంలో పడేసే అంశాలను లేవనేపి ప్రజలను తన వైపు ఆకర్షింపచేసుకున్నారు. దీనికి తోడు టిడిపి,జనసేన పార్టీల నాయకులు పెద్దఎత్తున ప్రచారాలలో పాల్గొని ఎన్‌డిఏ కూటమిలోని బిజెపి పార్టీ అభ్యర్థికి పూర్తిమద్దతు తెలపడంతో ప్రజలు కొత్త నాయకుడి వైపు చూశారు. అయితే అనుకున్న విధంగానే కొత్త అభ్యర్థి భారీ మెజార్టీతో గెలుపొందారు. దీంతో ఆదోని నియోజకవర్గంలో టిడిపి,జనసేన పార్టీలకు గట్టి పట్టు లభించిందని ఇకపై ఆదోనిని శాసించేది మనమేనని గెలిచిన అభ్యర్థి ఇక్కడ ఉండే వ్యక్తి కాదని రాజకీయమంతా మనమే చూసుకుంటామని నాయకులు అనుకున్నారు. అయితే అనుకున్నది ఒకటి అయినది ఒకటి అన్న చందంగా అప్పటివరకు అందరిని కలుపుకుపోతున్న గెలిచిన అభ్యర్థి గెలిచిన అనంతరం టిడిపి పార్టీలోని కొంతమంది నాయకులను దూరం పెడుతూ వచ్చారు. ఎందుకు ఇలా చేస్తున్నారు అన్న సందేహం పెద్దఎత్తున ప్రజల్లో చర్చ మొదలైంది. గెలిచిన ఎమ్మెల్యేకు టిడిపి నాయకులు కొంతమంది పోలింగ్ జరిగే రెండు రోజుల ముందు నుండి తన ప్రత్యర్థులతో కలిసిపోయి వెన్నుపోటు రాజకీయాలు చేస్తున్నారని ఇది గమనించిన అదే పార్టీలోని కొంతమంది బిజెపి అభ్యర్థికి తెలియజేయడంతో ఆ అభ్యర్థి మౌనంగా ఉంటూ తన పని తాను చేసుకుంటూ వెళ్లారని అందువలనే టిడిపికి సంబంధించిన కొంతమంది నాయకులను దూరం పెట్టాడని పుకార్లు షికార్లు చేస్తుండగా టిడిపి పార్టీలోని ఒకవర్గానికి చెందిన కొంతమంది నాయకులు ఎమ్మెల్యేని గెలిపించుకోవడానికి...

• వివరాలు 2లో

## కార్వన్‌పేటలో ప్రజల కోసం పార్థసారథి..!



ఆదోని, సెప్టెంబరు 27,ప్రభాతవార్త
పట్టణంలోని కార్వన్‌పేట నందు ప్రజల కోసం పార్థసారథి అనే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి ఇంటింటికి తిరిగి ప్రజలను కలిసి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలో ఎక్కడ తిరిగినా సమస్యలు పుట్టగొడుగుల్లా వస్తున్నాయన్నారు. ఎన్‌డిఏ ప్రభుత్వానికి ఐదేళ్లు ప్రజలు అవకాశం ఇచ్చారని ఈ ఐదేళ్లలో ప్రజలకు ఆదోని అభివృద్ధి చేసి చూపుతామని అన్నారు. మున్సిపల్ కమీషనర్ కృష్ణ, టిడిపి, బిజెపి,జనసేన నాయకులు పాల్గొన్నారు.

## క్రాస్ రెగ్యులేటర్ నుంచి 15 వేల క్యూసెక్కుల నీటి విడుదల



పాములపాడు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:
పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుండి శ్రీశైలం కుడిగట్టు ప్రధాన కాల్వద్వారా భానకచర్ల క్రాస్ రెగ్యులేటర్ వద్దకు 15 వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. అక్కడి నుండి వెలుగోడు జలాశయానికి వెళ్లే తెలుగుగంగ కాల్వకు 13 వేల క్యూసెక్కులు, కెసిసి ఎస్కేప్ చానల్ కాల్వకు 2 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ఏఈ దేవేంద్ర శుక్రవారం తెలిపారు. ఇలా ఉండగా జిఎన్ఎస్ఎస్ కాల్వకు పూర్తిగా నీటి విడుదలను నిలిపివేసినట్లు ఆయన వెల్లడించారు.

# న్యాయశాఖమంత్రి ఇలాఖాలోని మున్సిపాలిటి స్థలాల భూకబ్జాకు పాల్పడుతున్న తెలుగుతమ్ముళ్లు

నంద్యాల, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త ప్రతినిధి:
నంద్యాల మున్సిపాలిటికి సంబంధించిన స్థలాలు నేడు బహిరంగ మార్కెట్లో కోట్ల విలువ చేస్తున్నాయి. ఈనేపథ్యంలో నంద్యాల జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటికి చెందిన స్థలాలపై అధికార టిడిపి నాయకులు కన్నేశారు. వాటిని కబ్జా చేసేందుకు రంగం సిద్ధం చేశారు. తాజాగా నంద్యాల మున్సిపాలిటి పరిధిలోని రైతునగర్ సచివాలయ అవరణలోని వర్మీకంపోస్ట్‌కు సంబంధించిన స్థలాన్ని కొందరు కబ్జాదారులు అక్రమించేందుకు పన్నాగం పన్నారు. ఇది మున్సిపాలిటికి సంబందించిన స్థలం అని బహిరంగంగా అందరికి తెలిసినా సబంధిత అధికారులు ఈస్థలం విషయంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ప్రజల్లో విమర్శలకు దారితీస్తుంది. నంద్యాల వాసులకు సుపరచితమైన నాగులకుంట రోడ్డులోని పాలకొమ్మచెట్టు ఉన్న ప్రాంతం నేడు టిడిపి నాయకులు కబ్జాచేసి ఏకంగా ఆప్రాంతంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించడం జరిగింది. ఈస్థలం మున్సిపాలిటికి చెందినదిగా నంద్యాలలో అధికారం చేపట్టిన అనేక మంది ప్రజా ప్రతినిధులకు తెలిసిందే. ఈవివాదాస్పదమైన స్థలాన్ని మున్సిపాలిటి అధికారులు స్వాధీనం చేసుకోలేకపోవడం పట్ల అంతర్యమేమిటో తెలుస్తోంది.





అలాగే రామకృష్ణ విద్యాలయం సంజీవనగర్ రైతుబజార్ పక్కనున్న పార్కు స్థలం వివాదంలో ఉన్న పరిస్థితుల్లో ఆ స్థలాన్ని కాపాడేందుకు మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి మున్సిపల్ అధికారుల ద్వారా సబంధిత విలువైన స్థలాని అక్రమణకు గురికాకుండా ఉండేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టి ఆ స్థలానికి ప్రహారి గోడను నిర్మించారు. అయితే టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే పార్కుస్థలానికి సంబంధించిన ప్రహారి గోడను డోజర్లతో కూల్చివేసి సొంత కార్యకలాపాలకు వినియోగించుకోవడం జరుగుతుందది. ఈవిషయాన్ని తెలుసుకున్న నంద్యాల జేసిగా పనిచేసిన రాహుల్‌కుమార్‌రెడ్డి స్థలాన్ని పరిశీలించి మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డిపై అగ్రహం వ్యక్తం చేస్తు ప్రహారి గోడ పడగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కోర్టులో ఉన్న స్థలంలో ఏవరు వెళ్లకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్‌స్థలాలను కాపాడాలని అదేశించారు. అయినా జేసి మాటలను పేడచెవిన పెట్టిన మున్సిపల్ కమిషనర్ సదరు ఆక్రమణ దారులకు కొమ్ముకాయడం జరిగింది. ఇలా నంద్యాల మున్సిపాలిటికి చెందిన స్థలాలు ఎక్కడెక్కడా ఉన్నాయో అధికారులు గుర్తించాలని వాటిని అక్రమణలు, కబ్జాలు కాకుండా కాపాడాలని మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లో పలుమార్లు కౌన్సిలర్లు కోరడం జరుగుతుంది. అధికార పక్షం నాయకులుచేస్తున్న కబ్జాలకు వత్తాసు పలుకుతున్న అధికారులకు ఎంత ముడుపులు ముట్టాయో అన్నది చర్చనీయాంశంగా మారింది. నంద్యాల మున్సిపాలిటిలో ఒక సెంటు ధర లక్షల నుండి కోటి రూపాయల వరకు ధర పలుకుతుంది. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్నట్లుగా టిడిపి నాయకులు కబ్జాలకు పాల్పడుతున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. నాలుగు దశాబ్దాలకు పైగా రాజకీయ అనుభవం, అనేక ఉన్నత పదవులను అదిష్టించిన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఇలాఖాలో మున్సిపాలిటి స్థలాలు అన్యాక్రాంతం అవుతుంటే నిమ్మకు నీరెత్తినట్లు ఉంటూ చోద్యం చుస్తున్నారని బహిరంగగానే ప్రజలు విమర్శిస్తున్నారు. ఇలా అధికారంలోకి వచ్చిన నాయకులు స్థలాలను కబ్జాలు చేస్తు పోతే భవిష్యత్తులో మున్సిపాలిటికి సంబంధించిన స్థలాలు కనమరుగవుతాయని వెంటనే జిల్లా కలెక్టరు, మున్సిపల్ అధికారులు స్పందించి చర్యలు చేపట్టి విలువైన మున్సిపల్ స్థలాలను కాపాడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## సమతుల్య అహారాన్ని సేవించండి

నంద్యాల, సెప్టెంబరు 27,ప్రభాతవార్తప్రతినిది
మాతా శిశు సంరక్షణ కోసం ప్రతి సంవత్సరము సెప్టెంబరు నెలలో పోషన్ అబియాన్ మాసోత్సావాలు నిర్వహిస్తామని ప్రతి ఒక్కరు సమతుల్య అహారాన్ని తీసుకోని అరోగ్యంగా ఉండాలని కలెక్టరు రాజకుమారి అన్నారు. శుక్రవారము నంద్యాల పట్టణంలోని సెయింట్ జోషప్ పాఠశాల్లో జాతీయ పోషన్ మాసోత్సవాలు నిర్వహించగా అందులో కలెక్టరు పాల్గొని ప్రసంగించారు. ఈసందర్బముమాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమతుల్య అహారాన్ని తీసుకుని అరోగ్యవంతులుగా ఉండాలని చెప్పారు. విద్యార్తులు శారీరక మానసిక ఎదుగుదలకు కొరకు మంచి పౌష్టిక అమారాన్ని సేవించాలని చెప్పారు.





# 'దర్మారం'కు జన..నీరాజనం..!

- వేలాదిగా తరలివచ్చిన అభిమాన తరంగం
- టోల్‌గేట్‌నుంచి స్వాగత తోరణాలు... భారీ వెహికల్ శ్రేణితో స్వాగతం
- టాప్‌లేనివాహనంపై అభివాదం చేస్తూ.. ఎపిఎస్‌డిసిఎల్ చైర్మన్ దర్మారం
- ర్యాలీకి ప్రత్యేక ఆకర్షణగా 'గౌతం, భరత్, నాగ్' రెడ్డిల యూత్

3లో



# పట్టణంలో ఉరుసు మహోత్సవానికి ముస్తాబు అవుతున్న ఝుండా నిషాన్

: నమ్మకున్న వారికి కోరికలు తీర్చే దైవం.. ఉరుసు వేడుకలకు సిద్ధం



ఆత్మకూరు, సెప్టెంబర్27,ప్రభాతవార్త:
గత 35 సంవత్సరాల నుంచి భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారంల ఆత్మకూరు పట్టణంలో నడిబొడ్డున వెలసిన హజరత్ సయ్యద్ కరిముల్లా షాషాద్రి కాలెషాపీర్ మస్తాన్‌వలి, హజరత్ షేక్షావలి, షాషావలి, దూద్‌పీర్, అలైహి దర్గా ఉరుసు మహోత్సవ వేడుకలకు ముస్తాబు అవుతుందని ముజావర్ మహమ్మద్ యూసుప్ హుసేన్, సి.షంషాద్‌బి శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 29వతేది నుంచి 1వతేది వరకు పెద్దకబేల వీదిలో హజరత్ స్వాముల వారి దర్గా జెండా నిషాన్ వేడుకలను ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ వేడుకలో ఇతర జిల్లా నుంచి ప్రకాశం, కర్నూలు, నంద్యాల, తెలంగాణ రాష్ట్రం, కర్నాటక, ఆత్మకరు మండల పరిధిలోని చుట్టు పక్కల గ్రామీణ ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో తరలి వస్తారని అన్నారు. ఉరుసు మహోత్సవానికి కులమతాలకు తేడా లేకుండా హిందువులు, ముస్లింలు భక్తాదులు అందరుల కలసి రావాలని పిలుపు నిచ్చారు. ఎన్నో ఇబ్బందులతో సమస్యలను ఎదుర్కొంటున్న ప్రజలకు నిత్యం సేవలు అందిస్తూ ప్రతి సోమ, గురు, శుక్ర వారంలలో అనేక మంది భక్తులు దర్గా దగ్గర దూపాదీప నైవేద్యాలు ఇచ్చి తమ కోరికలు తీర్చుకుంటున్నారని అన్నారు. హజరత్ స్వాములు సేవలో పాల్గొని దైవ భక్తితో జరుగుతున్న ఈ పుణ్య కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున్న తరలి వచ్చి స్వాముల వారి ఆశీర్వాదం తీసుకోవాలన్నారు. 29రాత్రి 11గంటలకు గంధం, 30వేతది భక్తి తత్వ గీతాలు, 1వతేది జియారత్ అనే కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. వచ్చు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పలువురు ప్రముఖులు హజరవుతున్నట్లు వెల్లడించారు. అందరి సహాయ సహాకారలతో ముందుకు వెళ్లుతూ ఆత్మకూరు పట్టణంలో మూడు రోజుల పాటు జరిగే ఉరుసు కార్యక్రమాని విజయంతం చేసే విదంగా భక్తాదులు తరలి రావాలని పిలుపు నిచ్చారు.

## హాస్టల్ వార్డెన్ వికృత చేష్టల పై.. విచారణ

బాలికలపై లైంగిక వేదింపులు నిజమే..! వార్తాప్రభావం

జూపాడుబంగ్లా, సెప్టంబర్ 27, ప్రభాతవార్త
మండల కేంద్రమైన జూపాడు బంగ్లాలోని ఆదర్శ పాఠశాల బాలికల హాస్టల్‌లో మహిళా వార్డెన్ వికృత చేష్టలపై జిల్లా అధికారుల ఆదేశాల మేరకు విచారణ చేశామని ఎంఈఓ మద్దిలేటి తెలిపారు. ఈ నెల 26 వతేదిన వార్త జాతీయ దిన పత్రికలో హాస్టల్‌లో మహిళా వార్డెన్ వికృత చేష్టలు..! వార్డెన్‌పై ప్రిన్సిపాల్‌కు బాలికలు ఫిర్యాదు అనే శీర్షికన ప్రచురితమైన వార్తాకు జిల్లా అధికారులు స్పందించి విచారణ అధికారిగా ఎంఈఓ మద్దిలేటిని నియమంచారు. స్థానిక ఎంఆర్సీ భవనంలో శుక్రవారం ఎంఈఓ మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు వార్డెన్‌పై గురువారం విచారణ చేయడం జరిగిందన్నారు. బాలికలపై వార్డెన్ లైగింక వేదింపులకు పాల్పడిన విషయం నిజమేనని తమ విచారణలో వెల్లడైందన్నారు. సూమారు 20 మంది బాలికలు పైగా వార్డెన్‌పై వ్రాత పూర్వకంగా ఇచ్చిన స్టేంటిమెంట్‌లో సంతకాలు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా వసతి గృహంలో పని చేస్తున్న వంట మనుషుల స్టేట్ మెంట్ కూడా తీసుకోవడం జరిగిందన్నారు. వసతి గృహంలో జరిగే విషయాలు బయటకు చెబితే వంట మనుషుల పేర్లు సూసైడ్ నోట్‌లో వ్రాసి ఆత్మహత్యకు పాల్పడుతానని బెదిరించినట్లు వారు స్టేమెంట్ ఇచ్చారన్నారు. వీరితోపాటుగా ప్రిన్సిపల్ రమేష్‌ను కూడా విచారించి, ఆయన స్టేట్‌మెంట్‌ను కూడా నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ విచారణ నివేధికను డిఈఓకు పంపడం జరిగిందన్నారు.

## అంగన్ వాడి కేంద్రాల్లో ట్యాయిలెట్ల నిర్మాణాన్ని పూర్తి చేయండి

నంద్యాల, సెప్టెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి
జిల్లాలో 439 అంగన్‌వాడీ కేంద్రాల్లో 231 టాయిలెట్లు 425 తాగునీటి పైపులైను ఏర్పాట్లుకు ప్రభుత్వం 1.55కోట్లు మంజూరు చేసిందని నిర్మాణ పనులు వేగవంతముగా పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని జిల్లా కలెక్టరు రాజాకుమాని అర్‌అడబ్ల్యుస్ ఇంజనీర్లను అదేశించారు. శుక్రవారము కలెక్టరేట వీడియో కాన్ఫరెన్సు హాల్లో అంగన్‌వాడీ కేంకదాల్లో టాయిలెట్లు మంచి నీటి సౌకర్యముపై అర్‌డబ్ల్యుయస్ ఇంజనీర్లతో సిడిపిఓతో సమావేషము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్‌డబ్ల్యుయస్ ఎస్ఈ మనోహరుస్త్రీశిశుసంక్షేమ శాఖ పిడి లీలావతి తదితరులు పాల్గొన్నారు. ఇందులో కలెక్టరు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలో టాయిలెట్‌నిర్మాణానికి రూ 36 వేల ప్రకారము 231 టాయిలెట్లకు83.16లక్షలు మంచినీటి సదుపాయం కోసం 17వేల ప్రకారము 425 అంగన్‌వాడీ కేంద్రాల్లో 72.25 లక్షలు మొత్తం 656 పనులకు కేంద్ర ప్రభుత్వం 1.55కోట్లు నిదులు మంజూరు చేసిందనా ఒనరు. ఒక్కో టాయిలెట్ నిర్మానాన్ని మనస్సుపెట్టి చేస్తే మూడు రోజుల్లో చేయవచ్చుని ప్రయత్నిస్తే మంచి పలితాలు వస్తాయన్నారు. మంచినీటి సదుపాయం టాయిలెట్ నిర్మాణాలకు సంబందించిన పనులను వెంటనే ప్రారంబించి అక్టోబరు 15 తేదిలోగా నాన్యతతో పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ద తీసుకో వాలని కలెక్టరు అదేశించారు. అలశ్యము చేసే కొద్ది మెటీరియల్ కాస్టు పెరగడముతో పాటు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోలేమ న్నారు. సంబందిత అంగన్‌వాడీ కేంద్రాలసంప్రదించి పనుల పురోగతిపై ప్రతిరోజు పర్యవేక్షించాలన్నారు, నిర్మానాలు పూర్తియిన వెంటనే నిదులు మంజూరు చేస్తామన్నారు అలాగే అంగన్‌వాడీ కేంద్రాలకు తాగునీటిలో కెమికల బ్యాక్టీరియల్ కంటామినేషన్ లేకుండా శుద్దమైన నీటిని సరఫరా చేయాల న్నారు,.ఉపాది కింద 100రోజుల ప్రణాలికలో బాగంగా నాలుగు కిలోమీటర్ల సిసిడ్రైన్ల క్యానికి గాను 2.8కిలో డ్రైన్లు పూర్తియిందని పెండింగు ఉన్న 1.2కిలో సిసిడ్రైనుల వెంటనే పూర్తి చేయాలన్నారు.



## వైకాపా కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి



**వెల్దుర్తి, సెప్టెంబర్27, ప్రభాతవార్త :** మండలంలోని చెర్లకొత్తూరు గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్త శ్రీనివాసచారి సెల్యూటైటిస్ వ్యాధితో బాధపడుతూ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి శుక్రవారం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి అతన్ని పరామర్శించారు. అతని ఆరోగ్యపరిస్థితుల గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని ఆమె వైద్యులను కోరారు. ఏమైనా సమస్య ఏర్పడితే తమకు తెలపాలని బాధిత కుటుంబసభ్యులకు భరోసా ఇచ్చారు.

## పోటీల్లో సత్తా చాటిన జెడ్పీ పాఠశాల విద్యార్థులు

**ఆలూరు రూరల్, సెప్టెంబర్27, ప్రభాతవార్త:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో ఆలూరు జెడ్పీ పాఠశాల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు సత్తా చాటారు. అండర్-14 విభాగంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఎం.జ్యోతి లాంగ్‌జంప్‌లో ప్రథమ స్థానంలో నిలిచింది. అలాగే అండర్-14 విభాగంలో దేవి అనే విద్యార్థిని 400మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ప్రతిభ చాటిన విద్యార్థినిలను, శిక్షణ ఇచ్చిన పీఈటీ సరోజను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.సుజాత అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం

**వెల్దుర్తి, సెప్టెంబర్27, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన వెల్దుర్తి3వ సచివాలయం పరిధిలో 14,15వ వార్డుల్లో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం సూపర్‌వైజర్ ఆనమ్మ, మోహన్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. జ్వరం పీడిత ప్రజల రక్తనమునాలను వైద్యసిబ్బంది సేకరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాలనీలోని ఇళ్లలో నీటి తొట్టెలను పరిశీలించి, అవసరమైనచోట పిచికారి చేయించారు. చెత్త చెదారాన్ని ఎక్కడ పడితే అక్కడ వేయకుండా గ్రామంలో వచ్చే చెత్తబండిలోనే వేయాలని ప్రజలకు సూచించారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రామళ్లకోట పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ ఎం.వి.భువనతేజ, మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్‌వైజర్లు ఆనమ్మ, మోహన్, ఎంఎల్‌హెచ్‌పి, సిహెచ్‌ఓ ఎం.హసీన, ఏఎన్ఎం గోవిందమ్మ, ఆశాకార్యకర్తలు డి.సులోచన, కె.విజయమ్మ, బి.అనిత తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రాజారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన యాగంటి ఆలయ ఈవో



**బనగానపల్లె రూరల్, సెప్టెంబర్27, ప్రభాతవార్త:** బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డిని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి డి.ఆర్.కె.వి.ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు శుక్రవారం సాయంకాలం ఈవో డిఆర్‌కెవి ప్రసాద్ పట్టణంలోని స్థానిక బీసీ గుర్రెడ్డి కాంప్లెక్స్ ఆవరణంలో బీసీ రాజారెడ్డి ఆఫీస్ నందు ఆయనను కలిసి శ్రీ ఉమామహేశ్వరస్వామి వార్ల చిత్రపటాన్ని అందజేసి శేషవస్త్రంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యాగంటిపల్లె ఉపసర్పంచ్ బండి మౌళీశ్వరరెడ్డి, సాధుకొట్టం రామశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పిక్కిలివానిపల్లిలో పోషకాహార మాసోత్సవం

**– వెల్దుర్తి మండలంలోని 106 సెంటర్లలో పోషకాహార మాసోత్సవ కార్యక్రమాలు నిర్వహించాం..**

**వెల్దుర్తి, సెప్టెంబర్27, ప్రభాతవార్త**

వెల్దుర్తి ప్రాజెక్టు రామళ్లకోట సెక్టార్‌లోని పిక్కిలివానిపల్లి గ్రామంలో శుక్రవారం పోషకాహార మాసోత్సవ కార్యక్రమం సిడిపిఓ లూక్, సూపర్‌వైజర్ బి.సరస్వతమ్మల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా లూక్ మాట్లాడుతూ మండలంలోని 106 సెంటర్లలో ఈ కార్యక్రమాన్ని అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు బాలింతలు, గర్భిణీలతో కలిసి చేశామన్నారు. సెప్టెంబర్1 నుంచి 30 వతేది వరకు ఈ కార్యక్రమాన్ని భారత ప్రధాని నరేంద్రమోడి ప్రవేశపెట్టారన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భవతులు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం అందించాలన్నారు. రక్తహీనతను తొలగించడానికి అదనపు ఆహారం బాలింతలకు అవసరమన్నారు. గర్భవతులను విశ్రాంతి అవసరమన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా త్రాగేనీటిని కాచి చల్చార్చి వడబోసి త్రాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ లూక్, సూపర్‌వైజర్ బి.సరస్వతమ్మ, హెచ్ఎం ఉమామహేశ్వరి, అంగన్‌వాడీ వర్కర్ మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## నేడు సాయిబాబా గుడిలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**ఆలూరు రూరల్, సెప్టెంబర్27, ప్రభాతవార్త:** తిరుమల లడ్డూ పవిత్రతను రాజకీయ లబ్ది కోసం స్వామి వారి లడ్డూలో జంతువుల కొవ్వు కలిపారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరోపించడం దారుణమని ఆలూరు మండల వైసీపీ కో కన్వీనర్ వీరేష్ అన్నారు. వైసీపీ అధ్యక్షులు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం ఉదయం 9.30గంటలకు ఎమ్మెల్యే విరూపాక్షి ఆలూరు సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలూరు మండల వైసీపీ కో కన్వీనర్ వీరేష్ శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వైసీపీ సీనియర్ నాయకులు, జెడ్పీటీసీ, ఎంపిపి, వైస్ ఎంపిపిలు, అన్ని గ్రామాల ఎంపిటిసిలు, గ్రామ సచివాలయ కన్వీనర్లు పాల్గొని విజయవంతం చేయాలని వీరేష్ పిలుపునిచ్చారు.

## ఆత్మకూరు సబ్ రిజిస్ట్రర్‌గా కరీంబాష బాధ్యతలు స్వీకరణ

**: మార్యద పూర్వకంగా కలసిన రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆకుల సలాం బాష**

**: రాష్ట్రవ్యాప్తంగా జరిగిన బదిలీలో రిజిస్ట్రర్ అధికారిగా బాధ్యతలు**

**ఆత్మకూరు, సెప్టెంబర్27, ప్రభాతవార్త:**



రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ శాఖలో పనిచేసే ఉద్యోగుల బదిలీల ప్రక్రియ శాఖల వారిగా ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిన విషయం అందరికి తెలిసిందే. అందులో బాగంగానే ఆత్మకూరు సబ్ రిజిస్ట్రర్‌గా పనిచేస్తున్న డి.ఆదినారాయణ బండిఆత్మకూరు మండలానికి బదిలీ కావడంతో ఆ స్థానంలో బేతంచర్లలో సబ్ రిజిస్ట్రర్‌గా విధులు నిర్వహిస్తున్న కరీం బాష శుక్రవారం ఆత్మకూరు సబ్ రిజిస్ట్రర్ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ముందుగా రియల్‌ఎస్టేట్ వ్యాపారి ఆకుల సలాంబాష మార్యద పూర్వకంగా పూలపుష్పం ఇచ్చి గౌరవ ప్రదంగా కలిశారు. ఈ సందర్భంగా ఆత్మకూరు సబ్ రిజిస్ట్రర్ అధికారి మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ శాఖలో జరిగే ప్రజల ఆస్తుల భద్రతపై అధికారులు అప్రమత్తంగా ఉంటామని తెలిపారు. అక్రమ రిజిస్ట్రేషన్‌లకు తావు లేకుండా పనిచేస్తామని అన్నారు. ఏవైన లోపాలుంటే నేరుగా నా దృష్టికి తీసుకోని రావాలని వివరించారు. బాధ్యతలు చేపట్టడంతో హర్షం వ్యక్తం చేయడం జరిగిందని తెలిపారు. డాక్యుమెంట్ రైటర్లు, రియల్‌ఎస్టేట్ వ్యాపారులు నూతన బాధ్యత చేపట్టిన సబ్ రిజిస్ట్రర్‌కు పలువురు అభినందనలు తెలియజేశారు.

## పలు క్రీడా పోటీలను ప్రారంభించిన బీసీ ఇందిరారెడ్డి

**బనగానపల్లె రూరల్, సెప్టెంబర్27, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలు క్రీడా పోటీలను రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరారెడ్డి ప్రారంభించారు. ఈ మేరకు ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నియోజకవర్గస్థాయి టోర్నమెంట్‌ను మరియు సెలక్షన్స్ కార్యక్రమాలను రిబ్బన్ కట్ చేసి ఆమె ప్రారంభించారు. ముందుగా బీసీ ఇందిరారెడ్డి అక్కడికి చేరుకోగానే విద్యార్థులు పూలవర్షం కురిపిస్తు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు కూడా ఒక భాగమన్నారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసం, శారీరక ధృఢత్వం కలుగుతుందన్నారు. కావునా ప్రతిఒక్క విద్యార్థి విద్యతోపాటు క్రీడల్లో కూడా పాల్గొనాలన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణించడం వల్ల ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పంప్‌సెట్లకు స్మార్ట్ మీటర్లు బిగించరాదు

**వెలుగోడు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** వ్యవసాయ పంప్‌సెట్లకు స్మార్ట్ మీటర్లు బిగించరాదని ఏపీ రైతు సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు పంట పెట్టుబడి సాయం కింద రూ.20 వేల ఇస్తామని తెలుగుదేశం పార్టీ ఎన్నికల హామి ఇచ్చిందని, కూటమి ప్రభుత్వ అధికారంలోకి రావడానికి రైతులు, కౌలు రైతులు పెద్ద ఎత్తున మద్దతు ఇవ్వడంతో భారీ మెజార్టీతో ముఖ్యమంత్రిగా చంద్రబాబు అధికారంలోకి రావడం జరిగిందన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేసి కష్టాల సుడిగుండంలో వున్న రైతాంగాన్ని ఆదుకోవాలని ఏపీ రైతుసంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ కార్యాలయంలో అందజేశారు.

## డీఎండబ్ల్యూవోను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ వక్ఫ్‌బోర్డు డైరెక్టర్



**ఆలూరు, సెప్టెంబర్27, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా డీఎండబ్ల్యూవో సబియా పర్వీన్‌ను మాజీ వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ కె.జాకీర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చన్ని అందించారు. కర్నూలు జిల్లాలోని వక్ఫ్‌బోర్డు భూముల గురించి అలాగే మైనార్టీ సంక్షేమం గురించి పలు అంశాల పై చర్చించారు. ఈ సందర్భంగా సబియా పర్వీన్ సానుకూలంగా స్పందిస్తూ జిల్లాలోని వక్ఫ్‌బోర్డు ఆస్తులను, భూముల తమ ఆధీనంలో ఉన్నాయని, ప్రతి దానికి రికార్డులు ఉన్నాయని అవి మొత్తం తమ పరిధిలోనే ఉన్నాయని తెలిపారు. వక్ఫ్‌బోర్డుకు సంబంధించిన భూములు ఏమైన ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె తెలియపరిచారు.

## అసత్య ఆరోపణలు చేస్తే కఠిన చర్యలు



**కర్నూలు విద్య, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో విత్తన శుద్ధి చేసే గోడౌన్ యజమానిని బెదిరిస్తు మంత్రి టీజీ భరత్ వచ్చి తాళం వేస్తారని కొందరి బెదిరింపు మాటలకు మంత్రికి ఎలాంటి సంబంధం లేదని మార్కెట్‌యార్డు ఎంపిక శ్రేణి కార్యదర్శి జయలక్ష్మీ తెలిపారు. మార్కెట్ అధికారులు అలాంటి మాటలు మాట్లాడినట్టు రుజువైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని విలేఖరుల సమావేశంలో ఆమె తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గత నాలుగు రోజుల కిందట కాటాదారులు సఫా విత్తన శుద్ధి గోడౌన్ యజమాని ఇస్మాయిల్‌తో కలిసి తమకు సమస్య పరిష్కారం చేయాలని కోరుతూ తమ వద్దకు వచ్చారని తాను వచ్చి నాలుగు రోజులు మాత్రమే అయింది త్వరలో ఎలాంటి సమస్య వున్నా పరిష్కారం చేసేలా చూస్తానని వారికి తెలిపానని అంతే కానీ ఈ సమస్యపై మంత్రి భరత్ పేరు ప్రస్తావన చేయడం సరైంది కాదన్నారు. ఈవిషయంపై విచారణ చేస్తున్నామని నిజ నిర్ధారణ తెలియగానే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మార్కెట్ అభివృద్ధి పనులు, పెండింగ్ పనులు రైతుల సౌకర్యాలు ఏమైనా అన్నింటిని పరిష్కారం చేసి రాష్ట్రంలోనే గుర్తింపు పొందిన మార్కెట్‌గా కర్నూలు వ్యవసాయ మార్కెట్‌ను అభివృద్ధి చేయడానికి తమవంతు సహకారం అందిస్తానని మంత్రి టీజీ భరత్ తెలిపారని అలాంటి వ్యక్తిపై ఇలాంటి అసత్య ఆరోపణలు రావడం బాధకరమన్నారు. మార్కెట్ అభివృద్ధికి, రైతులకు ఏవరైనా నష్టం చేస్తే సహించేది లేదన్నారు.

## శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్27, ప్రభాతవార్త**

శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)శుక్రవారంనాడు విజయడ్యాన్స్ అకాడమీ, నెల్లూరు వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివపంచాక్షరి, ఒంనమ:శివాయ, శివశివ శంకరా, శివతాండవస్తోత్రం, ఓంకారనాధం, తదితర గీతాలకు ఎ.లక్ష్మిప్రసన్న, కె.ఎస్.సాత్విక, ఎ.ప్రియవర్షిని, టి.ప్రియదర్శిని, ఎం.నందన్.జి.నందనశ్రీ తదితరులు నృత్యప్రదర్శన చేసారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాదన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

## కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**ఆదోని, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు అజయ్‌బాబు, సహాయ కార్యదర్శి నాగరాజులు డిమాండ్ చేశారు. ఇటీవల నూతనంగా భాద్యతలు చేపట్టిన మున్సిపల్ కమీషనర్ కృష్ణను ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు అజయ్‌బాబు, సహాయ కార్యదర్శి నాగరాజుతో పాటు నాయకులు, కార్మికులు మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ పారిశుద్య కార్మిక సమస్యలు మరియు ఎలిమెంటరీ స్కూల్‌లో పనిచేస్తున్న స్కూల్ స్వీపర్స్(ఆయాల) సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్మికులకు ఇవ్వవలసిన పనిముట్లు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు వెంకన్న, భీమేష్, జిల్లా సమితి సభ్యులు కల్లుబావి రాజు, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు జయరాజు, జాన్‌బాబు, లక్ష్మన్న పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ బీజేపీ సభ్యత్వాన్ని తీసుకోవాలి

**– హైకోర్టు సీనియర్ అడ్వకేట్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పురుషోత్తంరెడ్డి**



**కౌతాళం, సెప్టెంబర్27, ప్రభాతవార్త:** ప్రతిఒక్కరూ బీజేపీ సభ్యత్వాన్ని తీసుకోవాలని, దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని హైకోర్టు సీనియర్ అడ్వకేట్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పురుషోత్తంరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలకేంద్రమైన కౌతాళంలోని అక్కమ్మతోటలో బీజేపీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముక్య అతిథిగా హైకోర్టు సీనియర్ అడ్వకేట్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం మొత్తం మీద బీజేపీ సభ్య నమోదు కార్యక్రమం జరుగుతుందన్నారు. ఇదులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూలు జిల్లా మరియు మంత్రాలయం నియోజకవర్గంలో ఎక్కువశాతం సభ్యత్వ నమోదు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రతిఒక్కరూ దేశం అభివృద్ధి కోసం బీజేపీ సభ్యత్వం తీసుకోవాలన్నారు. ఎన్‌డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశం మొత్తం మీద 20 కోట్ల మంది సభ్యత్వాలు చేయాలని బీజేపీ ప్రభుత్వం 11 సంవత్సరాలు దేశ అభివృద్ధి కోసం పని చేసిందన్నారు. రాబోయే రోజుల్లో కూడా దేశ అభివృద్ధి కోసం ప్రజల కోసం ఇంకా ఎన్నో సేవలు అందించేందుకు బీజేపీ పార్టీ ముందుకెళ్తుందన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల్లో చేయలేని అభివృద్ధి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముక్యమంత్రి చంద్రబాబునాయుడు వంద రోజుల్లనే ఎంతో అభివృద్ధి చేశరన్నారు. ముఖ్యంగా కౌతాళం మండలానికి వంద పడకల ఆస్పత్రిని మంజూరు చేయిస్తానని, ఇక్కడ ప్రజలు ఆరోగ్య సమస్యలతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యలన్నింటినీ బీజేపీ ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. కౌతాళంలో వంద పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేసేలా కృషి చేస్తామన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే మాదృష్టికి తీసుకొని రావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కమ్మతోట రామకృష్ణ, బీజేపీ నాయకులు రామాంజనేయులు, లింగన్న, బదినేహాల్ ప్రకాష్, రమేష్, మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు కొలిమిగుండ్లలో మండల విజన్ ప్లాన్ పై సమావేశం

**కొలిమిగుండ్ల, సెప్టెంబర్27, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొలిమిగుండ్లలోని మండల ప్రజాపరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శనివారం ఎంపిడివో ప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో మండల విజన్ ప్లాన్ పై వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల ప్రతినిధులతోపాటు పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ వర్గాల ప్రతినిధులు హాజరై మండల అభివృద్ధి ప్రణాళిక పై తమ అభిప్రాయాలను సభ దృష్టికి తీసుకురావాలని ఎంపిడివో తెలియజేశారు.

## హిందువులకు ముస్లింలకు ప్రతీకగా నిలిచిన షేక్షావలి షాషావలి దర్గాలు

**హోళగుంద, సెప్టెంబర్27, ప్రభాతవార్త:**





కర్నూలు జిల్లాలోనే ఎంతో ప్రసిద్దిగాంచిన షేక్షావలి, షాషావలి దర్గాలు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ దర్గా ఆవరణంలో మహబూబ్ సుభాని (జెండా కట్ట) దూదుపీరా, దాదీయా దర్గాలు ఉన్నాయని జిల్లాలోని ప్రముఖ దర్గాల్లో ఇదొకటి నిలుస్తుంది. ఇక్కడ ప్రతి సంవత్సరం అక్టోబర్, నవంబర్ నెలల్లో ఉరుసు అలాగే ప్రతి గురువారం ప్రత్యేక ఫాతేహాలు చేస్తారు. ఈ ఉరుసు ఉత్సవాలకు ఆంధ్ర రాష్ట్రం నుంచే కాక తెలంగాణ, మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తారు. గురువారం భక్తులు వేల సంఖ్యలో చేరుకుని ప్రత్యేక ఫాతేహాలు చేయించి రాత్రి షేక్షావలి, షాషావలి సన్నిధిలో బసచేసి మరుసటి రోజు ఉదయం తమ తమ ప్రాంతాలకు తిరిగి బయలుదేరుతారు. షేక్షావలి, షాషావలి తాతలు అరబ్ దేశానికి చెందినవారని స్థానిక పెద్దలు చెబుతుంటారు. భారతదేశంలో సంచరిస్తూ ప్రజలకు తోచిన సహాయం చేసేవారని దేశంలో అనేక ప్రాంతాలు తిరిగిన తాతలు రాయచూర్‌లో కొద్ది రోజులు గడిపి చివరకు ఎల్లార్తి గ్రామ సమీపంలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారు. ఇక్కడి ప్రజలకు ఎన్నో సహాయ సహకారాలు అందించిన తాతలు మహిమలు కలిగి ఉన్నారని ప్రాచుర్యంలో ఉంది. చివరికి దాదాపుగా 450 ఏళ్ల క్రితం వారు ఇక్కడే మరణించడంతో ఎల్లార్తి ప్రాంతం ప్రసిద్ది చెందింది. దీంతో అప్పటి నుంచి ఎల్లార్తి భక్తులు రాకపోకలు మొదలై జిల్లాలోనే పెద్ద పుణ్యక్షేత్రంగా ప్రసిద్ది చెందింది. నిత్యం సమస్యలతో సతమతమవుతూ, మానసికంగా ఇబ్బందులు పడుతున్నవారు ఎల్లార్తి తాతలను మొక్కుకుంటే అన్ని కష్టాలు తీరుతాయని భక్తుల యొక్క విశ్వాసం. వీరి వారసులుగా చెప్పుకుంటున్న సయ్యద్ తాజుద్దీన్ అహమ్మద్ ఖాద్రీ గతంలో పీఠాధిపతిగా వ్యవహరించేవారన్నారు. ప్రస్తుతం ఈయన మరణించడంతో తనయుడు పీఠాధిపతిగా వ్యవహరిస్తున్నారు. 2014 ఏప్రిల్ 19న షేక్షావలి, షాషావలి దర్గాలను ఆంధ్రప్రదేశ్ వక్ఫ్‌బోర్డు తమ పరిధిలోకి స్వాధీనం చేసుకుంది. అప్పటి నుంచి వక్ఫ్‌బోర్డు అధికారులు పర్యవేక్షణలో ప్రతి మూడు నెలలకొకసారి టెండర్లు పిలిచి నిర్వహణ కోసం కాంట్రాక్ట్ ఇస్తారు. ఎల్లార్తి షేక్షావలి, షాషావలి దర్గాలు మతసామరస్యానికి నిలుస్తాయని ఆనాటి నుంచి నాలుగైదు రాష్ట్రాల ప్రజలు నమ్ముతువస్తున్నారు. ఈ దర్గాకు ముస్లింలతోపాటు హిందువులు, క్రైస్తవులు తదితర మతాల వారు దర్శించుకుని ప్రత్యేక ఫాతేహాలు నిర్వహిస్తారు. 362 ఉరుసు ఏ షరీఫ్ ఎల్లార్తి గంధం 29/9/2024 ఆదివారం ఉరుసు 30/9/2024 సోమవారం, 1/10/2024 మంగళవారం జియారత్ కావునా వచ్చిన భక్తులు భక్తిశ్రద్దలతో ఉరుసు జరుపుకుని తమ తమ ప్రాంతాలకు తిరిగి వెళ్లాలని ఏపీ స్టేట్ వక్ఫ్‌బోర్డు అధికారులు, దర్గా నిర్వాహకులు, ఎల్లార్తి గ్రామ ప్రజలు తెలిపారు.

## క్రమశిక్షణతో విద్య, క్రీడల్లో రాణించాలి

**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** శుక్రవారం జరిగిన ఎస్‌జిఎఫ్ అండర్-19 వెయిట్‌లిఫ్టింగ్ ట్రైక్వాండో మరియు క్రికెట్‌లను వై పరమేశ్వర్‌రెడ్డి మరియు టౌన్ కళాశాల ప్రిన్సిపాల్ సుంకన్నలు ప్రారంభించారు. ఈకార్య క్రమంలో డివిఈఓ మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యలో, క్రీడలోల రాణించాలని పేర్కొన్నారు. ఈసందర్భంగా టౌన్ కళాశాల ప్రిన్సిపాల్ సుంకన్న మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడల్లో రాణించి కర్నూలు జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ కార్యదర్శి హర్షవర్ధన్, డిఎస్‌పిఓ భూపతిరావు, రియాజ్, నరసప్ప, కోచ్ వెంకటేష్, యూసుఫ్ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం..పర్యావరణాన్ని కాపాడుదాం..

**పత్తికొండ, సెప్టెంబరు 27, ప్రభాతవార్త**

మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదామని ఎంఈఓలు-1,2 తిమ్మారెడ్డి, రమేష్, జైభీమ్ యువత ఫౌండేషన్ (జెబివైఎఫ్) అధ్యక్షులు ఆవుల సోమన్నలు అన్నారు. శుక్రవారం జెబివైఎఫ్ ఆద్వర్యంలో స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల ఆవరణలో మరియు అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన ఎంఈఓలు-1,2 తిమ్మారెడ్డి, రమేష్, జెబివైఎఫ్ అధ్యక్షులు ఆవుల సోమన్నలు మాట్లాడుతూ సమాజంలో పర్యావరణాన్ని కాపాడాలంటే మొక్కలు నాటాలని అలాగే చెట్లు నాటడం వలన మనం పీల్చే గాలి వస్తుందని అలాగే స్వచ్ఛ భారత్ కావాలంటే చుట్టుపక్కల ప్రాంతాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే వన్యప్రాణులు జీవించాలంటే కూడా చెట్లు ముఖ్య అని అన్నారు. కెజిబివి ప్రిన్సిపల్, అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపల్ ఉమాకుమారి, బిజెవైఎం నాయకులు కరణం నరేష్, జెబివైఎఫ్ నాయకులు సురేష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు రూ.లక్ష విరాళం అందించిన గుడిసె ఆది కృష్ణమ్మ



**ఆదోని, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** విజయవాడ వరద బాధితులకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ రూ.1లక్ష విరాళం అందచేశారు. శుక్రవారం వరద బాధితుల సహాయార్థం రూ.1లక్షను మంత్రి నారా లోకేష్‌కు విరాళం అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తెలుగుదేశం ప్రభుత్వం కొన్ని పథకాలను 100రోజుల్లోనే అమలు చేసిందని అందుకే ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. నిరుపేదల కడుపు నింపేందుకు అన్నా క్యాంటీన్లను పునఃప్రారంభించి రూ.5లకే భోజనం అందిస్తున్న ఘనత టిడిపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ముఖ్యంగా వరదల సమయంలో విజయవాడ వరద బాధితులకు సిఎం చంద్రబాబు అండగా నిలిచారన్నారు.

## అంకాళమ్మ వారికి విశేష పూజలు

శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్27, ప్రభాతవార్త

లోక కల్యాణం కోసం శ్రీశైల క్షేత్ర గ్రామ దేవత అయిన శ్రీ అంకాళమ్మ వారికి శుక్రవారంనాడు ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేష పూజ జరిపించబడింది. ఇందులో భాగంగా శ్రీ అంకాళమ్మ వారికి అభిషేకం, విశేష అర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారిని చివరలో కుడివైపు ఉత్తరముఖంగా ఉంది. చతుర్భుజాలు కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన ఢమురుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట ముకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది. కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, విశేషఅబిషేకం అర్చనను నిర్వహించబడ్డాయి.

## ఘనంగా వరల్డ్ హార్ట్ డే వేడుకలు



**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** నగరంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాల కార్డియాలజి విభాగంలో ఇంటాస్ ఫార్మ ఆధ్వర్యంలో వరల్డ్ హార్ట్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో కార్డియాలజి విభాగాధిపతి డా.చంద్రశేఖర్‌తో పాటు కార్డియాలజి విభాగ వైద్యులు పాల్గొన్నారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా కేక్ కట్‌చేసి ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం కార్డియాలజి విభాగాధిపతి డా.చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 29న వరల్డ్ హార్ట్ డేను నిర్వహిస్తామని తెలిపారు. కర్నూలు నగరంలో 2002 సంవత్సరంలో కర్నూలు హార్ట్ ఫౌండేషన్‌ఏర్పాటు చేశామని 2003 సంవత్సరం నుండి వరల్డ్ హార్ట్ డే వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో కర్నూలు హార్ట్ ఫౌండేషన్ అధ్యక్షులు, జిల్లా కలెక్టరు రంజిత్ బాషా, కర్నూలు ఎంపీ బస్తిపాట నాగరాజు, రిటైర్డు కలెక్టరు రామశంకర్ నాయక్, అబ్బా టివి డాక్టర్ హరి ప్రసాద్ తదితరులు పాల్గొంటారని చెప్పారు.

## ఇనోవా బాధితులకు ఉపశమనం కలిగించాలి

**తుగ్గలి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త**

ఎస్‌సి కార్పొరేషన్ ఎన్ఎస్ ఎఫ్డిసి ఇనోవా బాధితులకు ఉపశమనం కలిగించాలని ఏపి ఎమ్మార్పీఎస్, ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగ అన్నారు. ఈ సందర్భంగా టిఎం రమేష్ మాదిగ మాట్లాడుతూ 2016-17లో అప్పటి ప్రభుత్వ హయాంలో షెడ్యూల్ కులాలకు చెందిన వారికి అప్పటి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎన్ఎస్ ఎఫ్డిసి పథకం కింద ఉపాధి కోసం ఇనోవా కార్లను మంజూరు చేసిందన్నారు. ఇనోవా కారు తీసుకున్న బాధితులకు కార్ల నుంచి వచ్చే ఆదాయం తినడానికి, పూట గడుపుకోవడానికి సరిపోతుంది తప్ప ఎలాంటి ఆదాయం లేదన్నారు. దీంతో వాటి లోన్ పేమెంట్ రిటర్న్ కట్టాలని నోటీసులు మంజూరు చేస్తూ లబ్దిదారులను ఇబ్బంది పెడుతూ షూరిటీ ఉన్న ప్రభుత్వ అధికారుల జీతాలలో కోతలు పెడుతూ లబ్దిదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఎన్ఎస్ఎఫ్డిసి లోన్ల ద్వారా తీసుకున్న ఇనోవా కార్ల బాధితులు ప్రభుత్వానికి ఎలాంటి రుసుం చెల్లించకుండ రుణమాఫీ చేఇ బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ కర్నూలు నగరంలోని ఎస్‌సి కార్పొరేషన్ ఈడిని మర్యాదపూర్వకంగా కలుసుకుని వినతిని అందచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ఎస్ కర్నూలు సిటీ ప్రెసిడెంట్ గోవిందు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## అయోమయం (ఆదోని) రాజకీయం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** తాము ఎంతో కష్టపడ్డామని.. పోలింగ్ బూతుల్లో కూర్చోవడానికి కూడా ప్రస్తుత ఎమ్మెల్యేకు అప్పట్లో ఎవ్వరూ లేరని మా నాయకుడి వర్గమే అన్ని దగ్గరుండి చూసుకుని కూటమి ఎమ్మెల్యేను గెలిపించుకున్నామని అయినా ఎమ్మెల్యే తమను గుర్తించడం లేదని పలుమార్లు ఆరోపిస్తూ వస్తున్నా వారి నాయకుడు మాత్రం మౌనం పాటిస్తూ వచ్చారు. ఇదిలా కొనసాగుతూ ఉండగా టిడిపి నూతన పార్టీ కార్యాలయం ఓపెనింగ్ సందర్భంలో నియోజకవర్గ టిడిపి మాజీ ఎమ్మెల్యే ఉన్నట్లుండి ప్రస్తుత ఎమ్మెల్యేపై నిప్పులు చెరిగాడు. తమకు ప్రాధాన్యత ఇవ్వటం లేదని ఎమ్మెల్యే తనకి ఇష్టం వచ్చినట్లుగా నడుచుకుంటున్నారని చెప్పడంతో ఈ మాటలు సోషల్ మీడియాలో పెద్దఎత్తున గందరగోళాన్ని సృష్టించాయి. దీంతో ప్రజలందరు అయోమయానికి గురయ్యారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే టిడిపి పార్టీలో మూడు, నాలుగు వర్గాలు ఉన్నాయని వారు సరిగా లేక నాపై నిందలు వేయడం సరికాదని జనసేన నాయకులు, టిడిపి పార్టీలోని కొంతమంది నాయకులు తన వెంటే ఉన్నారని ఆదోని నియోజకవర్గం అభివృద్ధి చేయడమే తన కర్తవ్యమని ఎవరు ఏమి అనుకున్నా తనకు అవసరం లేదని డైరెక్ట్‌గా మీడియాకు క్లారిటీ ఇచ్చారు. దీంతో వారిద్దరి మద్య మరింత దూరం పెరిగిందని చెప్పవచ్చు. దీంతో బిజెపి పార్టీ ఎమ్మెల్యే తన పార్టీని బలోపేతం చేసుకోవడానికి వైసిపి పార్టీలో ఉన్న కొంతమంది నాయకులను టిడిపిలో ఉన్న కొంతమంది నాయకులను తన పార్టీలో చేర్చుకుని బిజెపి పార్టీని బలరుస్తూ ప్రత్యర్థులను ఇరకాటంలో పడేసే ప్రణాళిక సిద్దం చేసుకున్నట్లు కనబడుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇదంతా గమనిస్తున్న టిడిపి మాజీ ఎమ్మెల్యే వర్గం ఇటీవల ప్రభుత్వం చేపట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి సభాప్రాంగణానికి చేరుకుని కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షులు మరికొందరు టిడిపి నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. అయితే సభ జరుగుతుండగా టిడిపి మాజీ ఎమ్మెల్యే ప్రసంగం అయిపోయిన వెంటనే వారికి సంబంధించిన క్యాడర్ మొత్తం ఉన్నట్టుండి ఒక్కసారిగా సభ నుండి బయటకు వెళ్లిపోయారు. ఇది గమనించిన టిడిపి మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత ఎమ్మెల్యే మాట్లాడుతారని ఎవ్వరు వెళ్లకూడదని విన్నవించినా ఎవరూ వినకుండ వెళ్లిపోవడం గమనార్హం. కావాలనే ఎమ్మెల్యే ప్రసంగం వినకుండ ఒక వర్గానికి చెందిన టిడిపి క్యాడర్ మొత్తం కుర్చీలు ఖాళీ చేసి వెళ్లారని, ప్రస్తుత ఎమ్మెల్యేకు క్యాడర్ లేదనే సందేశం అందరికి తెలిసేలా చేయాలనే ప్రయత్నం చేసినట్లు కనబడుతుందని దీనివలన అయినా వారి దారిలోకి ఎమ్మెల్యే వస్తాడనే ఉద్దేశ్యంతో పక్కా ప్రణాళిక వేసినట్లు కనబడుతుందని పలువురు రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. ఒకవైపు ఓడిన వైసిపి అభ్యర్థి ఓడిన బాధలో నియోజకవర్గానికి దూరంగా ఉన్నారని చెప్పవచ్చు. కూటమి అభ్యర్థిని గెలిపించుకున్నా ప్రయోజనం లేకుండా పోయిందనే బాధ మరొకరిది అయిపోయింది.. ఒకప్పుడు శాసించిన రాజకీయం..యాచించే పరిస్థితికి..వచ్చిందా..అనే సందేహాలు ప్రజల్లో నెలకొన్నాయి. టిడిపి అధిష్టానం ఇప్పటికైనా పరిస్థితిని గమనించి కష్టపడిన నాయకులకు సముచిత స్థానం కల్పించకపోతే ఆదోని నియోజకవర్గంలో టిడిపికి మనుగడ సాగదు అనడంలో ఎలాంటి సందేహం లేదు. లేనిపక్షంలో టిడిపి పార్టీకి నియోజకవర్గంలో భారీఎత్తున నష్ట జరిగే అవకాశం ఉందని ప్రజలు పెద్దఎత్తున గుసగుసలాడుతున్నారు.

# 'దర్మారం'కు.. జన..నీరాజనం..!



**డోన్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త**

రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ (ఏపిఎస్‌డిసిఎల్) ఛైర్మన్‌గా దర్మారం సుబ్బారెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించిన అనంతరం మొట్టమొదటిసారిగా డోన్ వచ్చిన ఆయనకు అభిమాన తరంగం ఒక ఉప్పెనలా కదలివచ్చి స్వాగతాంజలిని ఘటించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వందరోజులుగా స్తబ్దతగా ఉన్న దర్మారం వర్గీయులు తాము అమితంగా అభిమానించే నేత తాము ఆశించిన రీతిలో ఒక ప్రత్యేకమైన హోదాతో తమ ఊరికి వస్తున్నాడన్న సమాచారంతో వారిలోని ఉత్సాహం ఉరకలేసింది. నియోజకవర్గంలోని బేతంచెర్ల, డోన్, ప్యాపిలి మండలాల్లోని వివిధ గ్రామాలనుంచి ఆయన వర్గీయులు, అభిమానులు పెద్దఎత్తున ఒక కదలితరంగంలా కదలివచ్చి స్వాగతం పలకడం విశేషం. ముందుగానే దర్మారం వస్తున్నాడన్న సమాచారాన్ని అందుకున్న ఆయన వర్గీయులు ప్రత్యేకవాహనాల్లో డోన్‌కు చేరుకుని డోన్ పట్టణానికి 10కి.మీ.దూరంలోని టోల్‌గేట్‌వద్ద పూలమాలలతో స్వాగతం పలికి అక్కడినుంచి భారీ వాహనశ్రేణితో అనుకరిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు.

**దర్మారం రాకతో అభిమానుల్లో 'ఉరిమే ఉత్సాహం':** ముందుగానే దర్మారం వస్తున్నాడన్న విషయాన్ని ఫెక్సీలు, స్వాగత తోరణాలతో పట్టణ పురవీదులను అభిమానులు పసుపుమయం చేసారు. శుక్రవారం ఉదయం బైపాస్‌రోడ్డులోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్దకు దర్మారం వస్తున్నాడన్న సమాచారంతో వేలాదిగా ఆయన వర్గీయులు, స్నేహితులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. పెద పెట్టున బాణసంచాను కాల్చుతూ పార్టీ పతాకాలతో మోటార్‌బైకెల ర్యాలీని పురవీదుల్లో నిర్వహిస్తూ అక్కడికి చేరుకున్నారు. ముఖ్యంగా యువతలో ఉరిమే ఉత్సాహం ఉరకలేయగా దర్మారంను టాప్‌లేని వాహనంపై ఊరేగిస్తూ ర్యాలీ అగ్రబాగాన చిందులుతొక్కారు. ఐటిఐనుంచి ర్యాలీ కొత్తబస్టాండ్, స్టేట్‌బ్యాంక్ మీదుగా పాతబస్టాండ్ వరకు సాగింది. టాప్‌లేని వాహనంపై దర్మారం ప్రజలకు ఆత్మీయంగా అభివాదం చేస్తూ కన్పించారు. స్థానికుడు కావడం, అందరితో కలుపుగోలుతనాన్ని ప్రదర్శించే దర్మారంకు పదవి వచ్చిందన్న విషయాన్ని తెలుసుకున్న పట్టణ ప్రజలు, అధికారులు సైతం అభినందనలు తెలిపేందుకు కదలిరావడం విశేషం.

**మీ ఆశీర్వాదాలే.. నన్నింతవాన్ని చేశాయి:దర్మారం** ఊరేగింపు పాతబస్టాండ్‌కు చేరుకున్నాక దర్మారం బహిరంగ ప్రసంగం చేసారు. రైతుబిడ్డగా డోన్ గడ్డపై పుట్టిన తనను ఇంతవాన్ని చేసిన ఘనత అంతాకూడా ఈ ప్రాంత ప్రజలదేనన్నారు. ఈ హోదా అంతాకూడా గత మూడేళ్లుగా తనను అంటిపెట్టుకుని ఉన్న అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలవల్లనే వచ్చిందని ఆయన గుర్తుచేసారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబునాయుడికి తామెంతో రుణపడి ఉంటామని తమపై నమ్మకంతో కట్టబెట్టిన పదవికి వన్నెతెస్తూ రాష్ట్ర అభివృద్ధికి, డోన్ ప్రజల అభ్యున్నతికి పార్టీ బలోపేతానికి నిరంతరం అహర్నిశలు శ్రమిస్తానని మాటిస్తున్నట్లు చెప్పారు. నమ్మిన సిద్దాంతం, నమ్ముకున్న అభిమానం కోసం ఎంతటి కష్టాన్నైనా ఎదిరించేందుకు ఎట్టిపరిస్థితుల్లో వెనుకాడనని మరొక్కసారి పునరుద్ఘాటించారు. ఇదిలావుండగా ర్యాలీలో సుబ్బారెడ్డి తనయులు, సోదరులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గౌతం, భరత్‌రెడ్డిలతోపాటు సోదరులు నాగిరెడ్డిలు తమకు వచ్చింది విత్తనాభివృద్ది సంస్థ ఛైర్మన్ పదవి కావడంతో సింబాలిక్‌గా ఉండేందుకు కర్షకుడి పక్షాన వారున్నట్లు ప్రతి బింబించేలా ఆకుపచ్చని తలపాగాలను ధరించి ర్యాలీలో పాల్గొనడం చూపరులను ఆకట్టుకుంది. టాప్‌లేని వాహనంపై సుబ్బారెడ్డితోపాటు, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ మురళీక్రిష్ణగౌడ్, పార్టీ పట్టణాధ్యక్షులు సిఎం శ్రీను, బేతంచెర్ల పార్టీ అధ్యక్షులు షేక్షావలిలు వుండగా ఊరేగింపుకు ప్యాపిలి మండల మాజీ ఎంపిపి ఆర్‌యి రాఘవేంద్ర, చిన్ననాగిరెడ్డి, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గంధం శ్రీను, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు ప్రజావైద్యశాల మల్లికార్జున, పట్టణ టిడిపి సమన్వయ కమిటీ ఛైర్మన్ ఆలా మల్లికార్జునరెడ్డి, స్టేట్ లీగల్‌సెల్ అడ్వయిజర్ మదుసూదన్‌గౌడ్, యువనాయుడు గౌతంరెడ్డి, భరత్‌రెడ్డి, బేతంచెర్ల సమన్వయ కమిటీ ఛైర్మన్ ఉన్నం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి, సర్పంచ్‌లు రామిరెడ్డి, మల్లెంపల్లి జయన్న, గోసానిపల్లి ఎల్‌ఐసి శ్రీరాముడు, బుగ్గానపల్లె రమేష్, బేతంచర్ల మున్సిపల్ కౌన్సిలర్లు, డోన్ పట్టణ బిసి సెల్ అధ్యక్షులు చక్రపాణిగౌడ్, తెలుగుయువత బోరెడ్డి అ ఖిలాష్‌రెడ్డి, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి సిటీ కేబుల్ కిరణ్ణ, చిన్నకాంత్, పెద్దకాంత్, మండల తెలుగుయువత అధ్యక్షులు కోనేటి కాశీ విశ్వనాథ్, ఉడుములపాడు ప్రవీణ్‌రెడ్డి, ఎస్‌టి గుల్సన్, కెడి ప్రభాకర్, జగదుర్తి శేఖర్‌రెడ్డి, పీరా, ట్రైర్ల హనుమంతరెడ్డి దంపతులు తదితరులు పాల్గొన్నారు. కాగా న్యాయవాదులు బి బాస్కర్, సుంకన్నగౌడ్, శాంతి ట్రైప్ శ్రీరాములు గౌడ్‌లతోపాటు అధికారులు సీడ్స్ జిల్లా మేనేజర్ ధనలక్ష్మి, స్టోర్స్ ఇన్‌చార్జి రామచంద్రుడు, ప్లంట ఇంజనీర్ రవిప్రకాష్, రహిమాన్, వ్యవసాయశాఖ ఎడిఏ అశోక్‌వర్దన్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారి షఫి తదితరులు దర్మారంను అభినందించారు.

# అక్టోబరు 7న దేవరగట్టు బన్ని ఉత్సవాలు ప్రారంభం



**ఆలూరు, సెప్టెంబరు 27, ప్రభాతవార్త**

రాష్ట్రంలోని కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం హోళగుంద మండలంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవాలు అక్టోబరు 7వ తేదీ నుండి ప్రారంభమై అక్టోబరు 16వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరుగుతాయని నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట,దేవరగట్టు గ్రామాల భక్తులు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవాలకు నెరణికి తాండ,కొత్తపేట,దేవరగట్టు,కొత్తపేట గ్రామాల పెద్దల ఆద్వర్యంలో సాంప్రదాయ ప్రకారం నెరణికి గ్రామ పురోహితులచే దేవరగట్టు శ్రీ మాలసాహితి మల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవానికి ముహూర్తం ఖరారు చేశారు. అక్టోబరు 7న గణపతి పూజ,స్వాముల వారికి కంకణాధారణ, నిశ్చితార్థం,ధ్వజారోహణం,12న విజయదశమి(బన్ని),మాంగళ్యధారణ, కళ్యాణోత్సవం, జైత్రయాత్ర, ముళ్లబండ,పాదాల కట్ట,రక్షపడి మీదుగా సమీవృక్షం చేరుట(సమీ పూజ),13న ఉదయం దైవవాణి(కాణికం),14న ఉదయం శ్రీ స్వామి వారికి పంచామృతాభిషేకం,రుద్రాభిషేకం,బండారు అర్చన,రథ సంస్కారం,మరియు రథాంగ హోమం,సాయంత్రం 4గంటలకు రథోత్సవం జరుగునని తెలిపారు. 15న ఉదయం గొరవయ్యల ఆటలు,గొలుసు తెంపుట,సాయంత్రం వసంతోత్సవం,కంకణ విసర్జన కార్యక్రమాలు జరుగునని 16న శ్రీ మాలసాహితి మల్లేశ్వర స్వాముల ఉత్సవ మూర్తులు నెరణికి గ్రామం చేరడంతో బన్ని ఉత్సవాలు ముగుస్తాయన్నారు. ముహూర్తం హోళగుంద ఎస్ఐ బాల నరసింహులు ఆద్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట గ్రామాల పెద్దలు,సర్పంచ్ తనయుడు సోము,మాజీ సర్పంచ్ తిమ్మయ్య,గాదిగౌడ్, మల్లికార్జున, రామలింగన్నగౌడ్,వీరనాగప్ప తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు శనగ విత్తనాలను పంపిణీ చేయాలి

**మంత్రాలయం,సెప్టెంబర్ 28,ప్రభాతవార్త:** మంత్రాలయం మండలంలోని అన్ని గ్రామాల రైతులకు మండల వ్యవసాయాధికారులు తక్షణమే రాయితీ శనగ విత్తనాలను పంపిణీ చేయాలని సిపిఎం నాయకులు జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం మండల వ్యవసాయాధికారి జీరా గణేష్‌కు రైతులకు శనగ విత్తనాలను ప ంపిణీ చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు అధికంగా కురవడంతో రైతులు సాగుచేసిన పత్తిపంట తీవ్రంగా నష్టం చేసిందన్నారు.అందువలన రబీ సీజన్‌లో పొలాల్లో శనగ పంట సాగుచేయాలని రైతులు ఎదురుచూస్తున్నారన్నారు.కావున అధికారులు వెంటనే ప్రభుత్వం తరుపున రాయితీ శనగ విత్తనాలను పంపిణీ చేయాలని కోరారు. దేవపుత్ర తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి మదర్ థెరిస్సా ఫౌండేషన్ రూ.10వేలు ఆర్థిక సహాయం

**పెద్దకడుబూరు,సెప్టెంబరు 27,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన పెద్దకడుబూరులో ఇటీవల జరిగిన అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి మదర్ థెరిస్సా ఫౌండేషన్ సొసైటీ వారు రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఫౌండేషన్ తరుపున బొగ్గుల అర్లప్ప,జగదప్ప ముక్కరన్నలు నగదును అందించారు. అగ్రిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబ సభ్యులకు అన్నివిధాల అండగా ఉంటామని ఫౌండర్ బొగ్గుల పరమేష్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనిల్, నరసన్న,రాజు,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు పొందవచ్చు..!

:- జిల్లా వ్యవసాయ అధికారిణి హేమలత



**పెద్దకడుబూరు,సెప్టెంబరు 27,ప్రభాతవార్త :** రైతులు వ్యవసాయ సాగులో ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించి వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులు పొందవచ్చని జిల్లా రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారిణి హేమలత అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని హనుమాపురం,పెద్దకడుబూరు గ్రామాల్లోని రైతు సేవా కేంద్రంలో మండల వ్యవసాయాధికారి వరప్రసాద్ ఆద్వర్యంలో కరీఫ్ పంటల్లో ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం బనవాసి ఉద్యాన శాస్త్రవేత్త మౌనిక,జిల్లా వ్యవసాయ అధికారిణి హేమలతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు మిరప, పత్తి,వరి పంటల్లో ప్రస్తుతం చేపట్టాల్సిన ఉత్తమ యాజమాన్య పద్ధతులపై క్షేత్ర సందర్శన మరియు రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. మిరపలో తామరపువ్వు నివారణకు రైతులు పాటించాల్సిన పద్ధతులు తెలియజేశారు. అలాగే పత్తి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. రైతులకు ఏ సమస్యలు వచ్చిన స్థానిక వ్యవసాయ అధికారుల సలహాలు,సూచనలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు,వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాలికలను చదివిస్తే అదే వారికి రక్షణ కవచము

– యన్‌యండి ఫయాజ్



**నంద్యాల, హస్పటల్, సెప్టెంబరు 27,ప్రభాతవార్త**

బాలికలను చదివిస్తే అదే వారికి రక్షణ కవచముగా ఉపయోగపడతుందని తెలుగు దేశం నాయకుడు యన్‌యండి ఫయాజ్ చెప్పారు. శుక్రవారము నంద్యాల పట్టణంలోని నందమూరి నగరు మండల పరిషత్ ఉన్నత పాఠశాల చైల్డ్ రైట్స్ జాయింట యాక్షన కమిటి (ల్యాంపు) సహకారముతో దళత సంక్షేమ సంఘం సొసైటి డైరెక్టరు శ్యాముల్ అద్యక్షతన దివ్యాంగుల పరిరక్షణ హక్కులపై సమావేషము నిర్వహించారు. ఇందులో తెలుగు దేశం యువనాయకులు యన్‌యండి ఫయాజ్ పాల్గొని ప్రసంగించారు.ఈకార్యక్రమంలో యంఈఓ బ్రమ్మ, దిశా సిఐరమేష్‌బాబు, ఉర్దూ స్కూలు ఇన్స్పెక్టరు అస్మద్దీన్ సిడబ్యుసి సభ్యులు వెంకటరమణ, హెచ:యం వుశేనిపీరా, ల్యాంప్ రాష్ర ంట కోఅర్డినేటరు సుబ్బాయమ్మతాటికొండ బుగ్గరాముడు, మరాటి సూరి, ఉమాకాంతయ్య, గడ్డంసుబ్బరాయుడు, రాష్ట్రబాలల హక్కుల పరిరక్షణ కమీషన్‌మాజీ అద్యక్షులురాలు వైరాజేశ్వరమ్మ రాపిడ్ సంస్థ బర్నబాస్,పాల్గొన్నారు. వీరందరి ఉద్దేశించి ఫయాజ్ మాట్లాడుతూ మన దేశంలోదివ్యాంగులు ఎక్కువగనే ఉన్నారు.వారికి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ప్రతి ఒక్క దివ్యాంగులు ఈ అవకాశమును సద్దినియోగము చేసుకోవాలన్నారు.అలాగే బాలికలను చదివిస్తే అదే వారికి రక్షణ కవచము ఉంటుందని చెప్పారు.

# కోటపాడులో గ్రామసభ



**కొలిమిగుండ్ల, సెప్టెంబర్27, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ ఎం.సుంకమ్మ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామానికి సంబంధించిన వివిధ అభివృద్ధి, సమస్యల పై చర్చించి తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కళావతి, టీడీపీ ప్రచార కార్యదర్శి శివరామిరెడ్డి, గ్రామ పంచాయతీ సెక్రటరీ అమరావతి, టి.చిన్నసుబ్బారెడ్డి, గ్రామ ప్రజలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 27, ప్రభాతవార్తః**

దేశ ఆర్థికాభివృద్దిలో పర్యాటక రంగం పాత్ర ముఖ్యమైనదని పర్యాటక ప్రదేశాలను గుర్తించి అభివృద్ది చేసుకోవడం ఎంతో అవసరమని జాయింట్ కలెక్టరు బి నవ్య అన్నారు. స్థానిక కెవిఆర్ ప్రభుత్వ కళాశాలలో చరిత్ర విభాగం వారు ఏర్పాటుచేసిన ప్రపంచ పర్యాటక దినోత్సవ సభకు ముఖ్య అతిథిగా విచ్చేశారు. జిల్లా పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి పరచడం ద్వారా స్థానిక ఆర్థిక పరిస్థితులు కూడ మెరుగుపడే అవకాశం ఉందని టూరిజం విద్యారంగ ప్రణాళికలో భాగం కావాలన్నారు. ప్రిన్సిపాల్ డా.వివిఎస్ కుమార్ మాట్లాడుతూ చరిత్ర, సంస్కృతి పరిరక్షణకు అలాగే ప్రసిద్దప్రదేశాలను దర్శించడం ద్వారా మానసిక ఉత్సాహనికి పర్యాటకరంగం చాల దోహదపడుతుందన్నారు. చరిత్ర విభాగాధిపతి డా.రాధ రమని, ఎన్ఎస్ఎస్ అధికారి ఏ జయలక్ష్మి విద్యార్థుల చేత పర్యాటకరంగానికి చెందిన వివిధ అంశాలపై పోటీలు నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు. సభలో స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు చెందిన బుచ్చిబాబు, వరలక్ష్మమ్మలకు సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో డా.దేవికా రాణి, వైస్ ప్రిన్సిపాల్ డా.మన్సూర్ రెహమాన్, డా.నూర్ బాషా, డా.ఆరతి చక్ర, విజయలక్ష్మి, జిల్లా పర్యాటకరంగ అధికారిణి విజయ ఉపన్యాసించారు. సభలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినిలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయి రోప్ పోటీలకు శభాష్‌పురం విద్యార్థి పవన్ ఎంపిక

**తుగ్గలి,సెప్టెంబరు 27,ప్రభాతవార్త :** మండల పరిధిలోని శభాష్‌పురం గ్రామానికి చెందిన మాల చెన్నకేశవులు,విజయలక్ష్మి దంపతుల కుమారుడు ఎం పవన్ అంతర్జాతీయ రోప్ పోటీలకు ఎంపికయ్యాడు. పవన్ నంద్యాల జిల్లా డోన్‌పట్టణంలో శ్రీ సుధా ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో 7వ తరగతి చదువుతున్నాడు. ఈ నెల 11 నుండి 16వ తేదీవరకు మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాలో జరిగిన జంప్ రోప్ అండర్–14క్రీడా విభాగంలో పవన్ తన సత్తా చాటి ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ పథకాన్ని సాధించాడు. నవంబరు నెలలో బ్యాంకాక్‌లో జరిగే అంతర్జాతీయ స్థాయి జంప్ రోప్ పోటీలకు అర్హత సాధించడం జరిగింది. దీంతో ఆ గ్రామప్రజలు పలువురు మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి ఎం పవన్ అంతర్జాతీయ స్థాయి రోప్ జంప్ పోటీలకు ఎంపిక కావడం చాలా గర్వంగా ఉందన్నారు. క్రీడా పోటీల్లో పవన్ మంచి ప్రతిభను కనబరిచి తల్లిదండ్రులు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని శభాష్‌పురం గ్రామ ప్రజలు పలువురు కోరుతున్నారు.

# కోట్ల ఆశయాలను నేరవేర్చాలి



**ప్యాపిలి సెప్టెంబరు27(ప్రభాతవార్త):** దివంగత ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కరరెడ్డి ఆశయాలను నేరవేర్చాలని మాజీ ఎమ్పిపి టి.శ్రీనివాసులు కోరారు. దివంగత ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కరరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం ప్యాపిలిలోని కోట్ల విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా కోట్ల విజయభాస్కరరెడ్డి పనిచేశారని, పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేశారని కోనియాడారు. పేద ప్రజల ఆకలిని తీర్చడం కోసం రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని రూపకల్పన చేసి అమలు చేసిన ఘనత కోట్లకే దక్కుతుందన్నారు. కేంద్ర మంత్రిగా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా కోట్ల చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచాయని పేర్కోన్నారు. కోట్ల అంటే కర్నూలు, కర్నూలు అంటే కోట్ల అనే స్థాయిలో దేశవ్యాప్తంగా గుర్తింపును తీసుకుని వచ్చారని స్పష్టం చేశారు. కోట్ల ఆశయాలను స్పూర్తిగా తీసుకోని నేరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామ్మోహన్, ఎస్.కె.వలి, చల్లా వీరా, రాజా రవి, నాగేంద్ర, పుల్లయ్య, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# మన ఇళ్లు...మన గౌరవం

**జూపాడుబంగ్లా, సెప్టంబర్ 27, ప్రభాతవార్త**

రాష్ట్రంలో ఎన్డీయే సర్కారు గత ప్రభుత్వం తప్పులను సరిదిద్దే ప్రయత్నం చేస్తోందని మన ఇళ్లు.. మన గౌరవం పేరిట సరికొత్త కార్యక్రమం చేపడుతోందని, తద్వారా పేదలకు న్యాయం జరుగుతుందని హౌసింగ్ ఏఈ జ్యోతి అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ పేదల సొంత ఇంటి కలనేరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం మన ఇల్లు, మన గౌరవం పేరుతో ఈ నెల 28 నుంచి మండల వ్యాప్తంగా ప్రతి లే అవుట్లలో అవగాహనా కల్పించాలని విలేకర్లతో విలేకర్లతో విలేకర్లతో ఆదేశించిందన్నారు. పిఎంఎవైలో గత ప్రభుత్వం మంజూరు చేసిన పేదల ఇళ్ల నిర్మాణాలను వచ్చే ఏడాది మార్చి నెలాఖరులోగా తప్పనిసరిగా పూర్తి చేయాల్సిందేనని, ఆ తరువాత నిర్మాణలు చేపట్టే గృహాలకు నిధులు వచ్చే అవకాశం లేవన్నారు.పెండింగ్‌లో ఉన్న గృహా నిర్మాణాలను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తిచేయాలని ఆమె కోరారు. మండల వ్యాప్తంగా జరిగే మన ఇళ్లు..మన గౌరం అనే కార్యక్రమంపై జరిగే అవగాహన సదస్సులను విజయవంతం చేయాలని ఆమె కోరారు.

# భవిష్యత్ ప్రణాళికతో చదివితే మంచి గుర్తింపు

–డీఎస్పీ ఉపేంద్రకుమార్

**గోనెగండ్ల సెప్టెంబరు 27 ప్రభాతవార్త :** విద్యార్థులు భవిష్యత్ ప్రణాళికతో చదివితే చదువుతో రానించి మంచి గుర్తింపు పొందుతారని ఎమ్మిగనూరు డీఎస్పీ ఉపేంద్రకుమార్ అన్నారు.మండల కేంద్రమైన గోనెగండ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలబాలికల భవిష్యత్ ప్రణాళిక పై పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మిగనూరు డీఎస్పీ ఉపేంద్రకుమార్ హజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు వెళ్లాలంటే చదువు పై శ్రద్ధ ఎంతో అవసరం అన్నారు.తల్లిదండ్రులు,ఉపాధ్యాయులతో మంచిగా మెలగాలని క్రమశిక్షణ అలవరుచుకోవాలన్నారు.ఈ పోటీ ప్రపంచంలో నెగ్గాలంటే కష్టపడ్డి సాధించే అలోచనలు,సానుకూల దృక్పదం,భవిష్యత్ ప్రణాళిక ఉండాలని సూచించారు.సమాజంలో గుర్తింపు తీసుకువచ్చే విధంగా మన చర్యలు ఉండాలని కోరారు.సమాజంలో జరిగే మార్పులు విధానాలను గమనించి ఆవిధంగా నడుచుకోవాలని చెప్పారు.ప్రతి విద్యార్థి చెడువ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు.ఈ అవగాహన కార్యక్రమంలో సీఐ గంగాధర్,హెచ్ఎం నాగభూషణం,పోలీసులు, ఉపాధ్యాయులు,పాల్గొన్నారు

# ఆసుపత్రి మెట్లపై జరిగిన గిరిజన మహిళా ప్రసవంపై వైద్యాధికారుల విచారణ



**కొత్తపల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్తః** కొత్తపల్లి మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలలో మెట్లపై జరిగిన చెంచుమహిళా ప్రసవంపై డిప్యూటి డిఎంహెచ్ఓ కాంతారావు నాయక్ విచారణ చేపట్టారు. శుక్రవారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఉన్న చెంచుగూడెంకు చేరుకొని బాధితులతో విచారించారు. గతంలో జరిగిన ప్రసవం కూడ ఆసుపత్రి మెట్లపై జరిగిందని బాధిత కుటుంబీకులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎంకు సమాచారం ఇచ్చారా లేదా నొప్పులతో ఆసుపత్రికి ఎలా వెళ్లారు అన్న వివరాలు ఆరాతీసి తల్లిబిడ్డ క్షేమం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్తపల్లి చెంచుగూడెంకు చెందిన ఈరమ్మ అనే గర్భిణి ఈనెల 21వ తేది మండల కేంద్రంలో ప్రభుత్వ వైద్య శాలకు పురిటినొప్పులతో ప్రసవం కోసం రావడం జరిగింది. అయితే గిరిజన మహిళ పట్ల వైద్యసిబ్బంది నిర్లక్ష్య విషయంపై జిల్లా అధికారుల అదేశాల మేరకు కొత్తపల్లి వైద శాలలో పనిచేస్తున్న వైద్యసిబ్బంది చెంచుగూడెంకు చెందిన గిరిజన మహిళా ఇరువురిని వేరు వేరుగా విచారణ చేపట్టామన్నారు. విచారణ నివేదికలను జిల్లా ఉన్నత వైద్యాధికారులకు అందజేస్తామన్నారు. ఈ విచారణలో వైద్యాధికారులు శ్రీజ, అస్రాప్ వలి స్థానిక వైదా ధికారులు మహమ్మద్ బేగ్, దీపా నాగవేణి ఉన్నారు.

# వైభవంగా శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవ

**శ్రీశైలంప్రాజెక్టు,సెప్టెంబర్27,ప్రభాతవార్త :** లోక కల్యాణం కొసం దేవస్థానం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి,మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది.కాగా లక్షకుంకుమార్చన తరువాత ఈ ఊయలసేవ జరిపించబడింది. భాగంగా ముందుగా లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతిపూజ జరిపించబడింది.అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది.తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడింది. ఊయలసేవను పురస్కరించుకోని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పలంకరణ,పుష్పార్చనలు జరిపించబడ్డాయి.

# రాష్ట్రస్థాయి అండర్-19 క్రికెట్ పోటీలకు మద్దికెర విద్యార్థి ఎంపిక



**మద్దికెర,సెప్టెంబరు 27,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలోని శ్రీ విద్యాసాయి జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఎంపిసి చదువుతున్నటువంటి కాలువ యువరాజ్ రాష్ట్రస్థాయి అండర్–19క్రికెట్ పోటీలకు సెలెక్ట్ కావడం జరిగిందని కరస్పాండెంట్ యజ్ఞం వెంకట్‌మాధవ్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎంతో పట్టుదలతో గత కొన్ని సంవత్సరాలుగా శ్రమించిన దానికి నేడు ఫలితం దక్కిందని అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సునీత,వ్యాయామ ఉపాధ్యాయుడు భాస్కర్ యాదవ్,అధ్యాపక బృందం,విద్యార్థులు ఎంపికైన విద్యార్థి యువరాజ్‌ను అభినందించారు.

# స్వర్ణాంధ్ర2047లో పాల్గొన్న విద్యార్ధులకు అభినందన




**ఆదోని,సెప్టెంబరు 27,ప్రభాతవార్త**

స్వర్ణాంధ్ర 2047లో పాల్గొన్న విద్యార్థుల్ని మరియు గెలుపొందిన వారిని విశ్వనారాయణ కళాశాలల ప్రిన్సిపల్ మల్లికార్జున అభినందించారు. శుక్రవారం విశ్వనారాయణ జూనియర్ మరియు ఒకేషనల్ కళాశాలలో స్వర్ణాంధ్ర 2047విజన్ ప్లాన్ తయారు చేయడంలో భాగంగా ప్రభుత్వం విద్యార్థుల అభిప్రాయాలు,ఆలోచనలను మరియు సలహాలను సేకరించడంలో భాగంగా విశ్వనారాయణ విద్యార్థుల ఉపన్యాసం,వ్యాసరచన,చర్చలలో జనరల్ మరియు ఒకేషనల్ విద్యార్థులు పాల్గొన్నారు. స్వర్ణాంధ్ర2047లో పాల్గొన్న విద్యార్థుల్ని మరియు గెలుపొందిన వారిని విశ్వనారాయణ కళాశాలల ప్రిన్సిపల్ మల్లికార్జున అభినందించి హర్షం వ్యక్తం చేశారు. గెలుపొందిన విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు కర్నూలులో అందచేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ; ఎస్ఐ

– శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు



**హాలహర్వి, సెప్టెంబర్27, ప్రభాతవార్త;** మండలంలోని ఆయా గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచామని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఎస్ఐ చంద్ర హెచ్చరించారు. ఈ మేరకు గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంకు కాతా వివరాలు, ఆధార్‌కార్డు వివరాలు అడిగితే ఇవ్వొద్దని తెలిపారు. సైబర్ నేరాలకు మోసపోయిన వారు వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే గ్రామాల్లో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలైన ఇసుక అక్రమ రవాణా, మట్కా, పేకాట, నాటుసారా తయారీ, అక్రమంగా కర్ణాటక మద్యం తరలింపు తదితర వాటికి పాల్పడే వారు ఉంటే ప్రజలు తమకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ సమావేశంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, పోలీసు కానిస్టేబుళ్లు గోవర్ధన్, అశోక్, అయ్యస్వామి, రంగానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎం.బి.బి.ఎస్.విద్యను విద్యార్థులకు దూరం చేస్తున్న కూటమి ప్రభుత్వం



**నందికొట్కూరు,సెప్టెంబర్ 27,ప్రభాతవార్త:** ఎం.బి.బి.ఎస్.విద్యను విద్యార్థులకు దూరం చేసేందుకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని, ఎన్.ఎం.సి. అనుమతులు ఇచ్చిన కళాశాలలో మౌళిక వసతులు కల్పించలేమని ప్రభుత్వం చెప్పడం సిగ్గుచేటని పి.డి.ఎస్.యు.రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎం.డి.రఫీ విమర్శించారు. శుక్రవారం స్తానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు నేటనల్ మెడిసన్ కౌన్సిల్ అనుమతులు ఇచ్చిన పులివెందుల మెడికల్ కళాశాలలకు సీట్లు కేటాయించద్దని ప్రభుత్వమే ఎన్ఎంసి కి లేక రాయడం విద్యార్థులకు ద్రోహం చేయడమేనని, మెడిసన్ చేయాలని లక్షలాధి రూపాయలతో కోచింగ్‌లు తీసుకొని ర్యాంకులు సాధిస్తే సరిపడ సీట్లు లేక ఇతర దేశాలలో వైద్య విద్యను అభ్యసించడానికి వెళుతున్నారని ఆయన తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన కళాశాలలో ఉన్న సీట్లను భర్తీ చేస్తే మన రాష్ట్ర విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కాని ప్రభుత్వం మౌళిక వసతుల పేరుతో కాలయాపన చేస్తున్నదని ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి ఎన్.ఎం.సి.కి రాసిన లేఖను వెనక్కి తీసుకొని మూడో విడత కౌన్సిలింగ్‌లో పులివెందుల మెడికల్ కళాశాలకు సీట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థుల ఆధ్వర్యంలో ఆంధోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యాక్షులు యు.నవీన్‌కుమార్, షాహిద్, బాలాజి, హారి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# చెరుకులపాడు హత్య కేసులో కప్పట్రాళ్ల బొజ్జమ్మ పేరు తొలగింపు

**దేవనకొండ,సెప్టెంబరు 27,ప్రభాతవార్త :** చెరుకులపాడు హత్య కేసులో కప్పట్రాళ్ల బొజ్జమ్మ పేరును కర్నూలు జిల్లా కోర్టు తొలగించింది. పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ భర్త చెరుకులపాడు నారాయణని 2017లో హత్య చేశారు. ముద్దాయిలుగా 17మందిని పోలీసులు చేర్చగా ప్రస్తుత పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు,అప్పటి వెల్దుర్తి ఎస్ఐ నాగతులసి,ప్రసాద్‌ల పేర్లు గతంలోనే తొలగించగా నేడు తాజాగా కప్పట్రాళ్ల బొజ్జమ్మ పేరును కోర్టు తొలగించింది.

# ఎస్ఐను కలిసిన కెవిపిఎస్ నాయకులు

**మాధవరం(మంత్రాలయం),సెప్టెంబర్ 28,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మాధవరం ఎస్ఐ విజయ్ కుమార్‌ను మండల కెవిపిఎస్ నాయకులు శనివారంమర్యాదపూర్వకంగా కలిశారు.మండల నాయకులు సురేష్ ఆధ్వర్యంలో ఎస్ఐను కలిసి పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ మండలంలో కులవివక్షత ఉన్నచోట ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.పెద్దకడబూరు మండల ం కల్లుకుంట గ్రామంలో జరిగిన సంఘటన చాలా దారుణమన్నారు.మండలంలో కర్ణాటక మద్యాన్ని అరికట్టాలన్నారు.అక్టోబర్ రెండో తారీఖున జరిగే కెవిపిఎస్ జెండా ఆవిష్కరణకు రావాలని ఎస్‌ను ఆహ్వనించారు.మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న లాఅండ్ఆర్డర్ సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని ఎస్ఐ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు అంజి,ఇజ్రాయేలు,తిక్కన్న,ఇశ్రాయేలు,దేవ,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆ అధికారి కనుసన్నల్లో.. రేషన్ బియ్యం దందా..!

**- అందుకే ఆయన ఇక్కడి నుండి ట్రాన్స్‌ఫర్ పెట్టుకున్నట్లు సమాచారం**
**- రాబోయే అధికారికి తలనొప్పిగా మారిన అక్రమ రేషన్ బియ్యం దందా?**

**ఆలూరు రూరల్, సెప్టెంబర్27, (ప్రభాతవార్త):**
ఆలూరు మండలంలో రేషన్ బియ్యం మాఫియా రెచ్చిపోతుంది. పేదలకు అందాల్సిన చౌక బియ్యాన్ని పందికొక్కు ల్లా బొక్కేస్తున్నారు. కార్డుదారులకు రేషన్ బియ్యం చేరకముందే దోపిడి జరిగిపోతుందని డీలర్‌కు సరఫరా చేస్తున్న బియ్యం బస్తాల్లో తూకం తగ్గుతుంది. ఆలూరులో ఇంత జరుగుతున్నా ఎలాంటి దాడులు చేయకపోవడం ఆ నేత ప్రమేయం ఉన్నట్లు అనుమానాలకు దారితీస్తుంది. ఇంత అక్రమాలకు పాల్పడుతున్న అధికారి పై చర్యలు తీసుకోకుండా విచారణ చేసి ట్రాన్స్ ఫర్ చేస్తూ అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. ఇప్పుడు వచ్చే అధికారి గతంలో జరిగిన రేషన్ అక్రమాలు తన పైకి ఎక్కడ వస్తుందోంటూ భయంపడుతూ విధులకు హాజరుకావాల్సి వస్తుంది. గతంలో ఆ అధికారి స్టాక్‌పాయింట్లు ఏర్పాటు చేసుకుని బొలెరో మరియు ఆటోల్లో దగ్గరుండి అక్రమ రేషన్ బియ్యాన్ని తరలించినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంట్లో ఉన్నతాధికారులకు కూడా నెల నెల మామ్ముళ్ల ముదుతున్నట్లు అనుమానాలు లేకపోలేదు. వ్యాపారస్తులకు అధికారులతోపాటు నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఆలూరులో ఇంత జరుగుతున్నా సివిల్ సప్లయ్ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ విషయం పై కొత్తగా వచ్చిన సివిల్ సప్లయ్ అధికారిని వివరణ కోరగా గతంలో జరిగిన అవినీతి పై ఇప్పటి వరకు లేల్చకపోవడంతో విధుల్లో తాను చేరలేదని ఆయన వివరణ ఇచ్చారు. గతంలో జరిగిన అవినీతికి తనకు ఎలాంటి సంబంధంలేదన్నారు. గతంలో పనిచేసిన అధికారి లెక్కలు మొత్తం చూపిస్తే తాను విధుల్లో చేరతానని ఆయన వివరణ ఇచ్చారు.



**దాడులు చేస్తున్నా ఆగని అక్రమ రేషన్ బియ్యం దందా :** జిల్లాలో అక్కడక్కడ పోలీసులు, సంబంధిత అధికారులు దాడులు చేసి అక్రమ రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుంటున్నప్పటికి ఆలూరు వైపు మాత్రం ఏ అధికారి కూడా కన్నెత్తి చూడకపోవడం, ఆలూరులో అక్రమ రేషన్ బియ్యం దందాకు పాల్పడుతున్న ఆ అధికారి పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా కేవలం ట్రాన్స్ ఫర్ చేపట్టి చేతులు దులుపుకోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయండి : జాయింట్ కలెక్టర్

**నంద్యాల, సెప్టెంబర్ 27, (ప్రభాతవార్త):**
జిల్లాలో పర్యాటక రంగాన్ని మరింత అభివవృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ టూరిజం శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రపంచ పర్యాటెక దినోత్సవ వేడుకల సంధర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ క్విజ్ పోటీలలో గెలుపొందిన వివిధ పాఠశాలల విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవంలో జాయింట్ కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా జేసి మాట్లాడుతు జిల్లాలో పర్యాటక అభివృద్ధికి అపార అవకాశాలు ఉన్నాయని వీటన్నింటిని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. జిల్లాలో ఏకో టూరిజం, టెంపుల్ టూరిజం, ప్రఖ్యాతిగాంచిన గుహా సంపదలు ఉన్నాయనివాటన్నింటిని ప్రోత్సాహించి పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. విద్యార్థులు విద్యార్థి దశ నుండే పర్యాటక రంగంపై అవగాహన పెంపొంధించుకోవాలని, పర్యాటక రంగం ద్వారానే ప్రపంచంలోని అన్ని దేశాలు శాంతి మరియు ఆర్థికంగా అభివృద్ధి చెందాయన్నారు. అంతేకాకుండా పరోక్షంగా, ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు కలుగుతాయని జేసి తెలలిపారు. అనంతరం పర్యాటక రంగ అభివృది అధికారి సత్యనారాయణ మాట్లాడుతు జిల్లాలో ఉన్న ప్రముఖ పర్యాటక



ప్రదేశాలలను ఏడు టూరిజం సర్క్యూట్లుగా విభజించి అభివృద్ధి చేస్తున్నట్లుగా తెలిపారు. ఒకటవ సర్క్యూటివ్‌గా నవనందులు, రెండవ సర్క్యూటివ్‌గా మహానంది, పచ్చర్ల, సర్వనర్సింహ్మా స్వామి ఆలయం, మూడవది ఓంకారం, వై.యస్.ఆర్. స్మృతి వనం , బైర్లూటి, నాల్గవది ఆహోబిలం, నవ నర్సింహ్మాలు, ఐదవది యాగంటి, నవాబ్‌బంగ్లా, బెలుమ్‌గుహాలు, ఆరవది నందవరం, కొత్తూరు సుబ్బరాయుడు, ఏడవది బిలస్వర్గం గుహాలు, వాల్మీకిగుహాలు ఆర్.ఎస్.రంగాపురం దేవస్థానం అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్దం చేస్తున్నామని ఆయన తెలిపారు. అనంతరం స్వదేశీ దర్శన్ 2.0.చాలెంజ్ డెస్టినేషన్ జాయింట్ కలెక్టర్ అవిష్కరించారు. క్విజ్ పోటీలలో గెలుపొందిన వివిధ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు ప్రధానం చేశారు.

## ఎరువుల వ్యాగన్లను ఆకస్మిక తనిఖీ చేసిన జేసీ



**నంద్యాల టెక్కె, 27 సెప్టెంబరు, (ప్రభాతవార్త):**
నంద్యాల రైల్వేస్టేషన్‌కు వచ్చిన ఎరువుల వ్యాగన్లను జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల వ్యాగన్ల వివరాలను, ఎరువుల సరఫరా గురించి జిల్లా వ్యవసాయాధికారి వైవీ.మురళీకృష్ణ, మండల వ్యవసాయాధికారి ఇ.ప్రసాదరావును అడిగి తెలుసుకున్నారు. జిల్లాకు వచ్చిన ఎరువులలో మార్క్‌ఫెడ్‌కు 50శాతం, ప్రైవేట్ డీలర్లకు 50శాతం కేటాయించామని జేసీకి వ్యవసాయాధికారులు వివరించారు. రేక్ ఫైల్స్‌ను వెంటనే అప్రూవల్ చేయించుకోవాలని, రెండు మూడురోజుల్లో కాంప్లియన్స్ రిపోర్టు సమర్పించాలని వ్యవసాయాధికారులను జేసీ ఆదేశించారు.

## గ్రంధాలయాల ద్వారా జ్ఞానం పెంచుకోవచ్చు

**- గ్రంధాలయ నూతన భవనం ప్రారంభం**
**- ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి**
**చిప్పగిరి, సెప్టెంబరు 27, (ప్రభాతవార్త**
ప్రస్తుత కంప్యూటర్ యుగంలో గ్రంధాలయాలు భవితకు జ్ఞానం పెంపొందించుటకు ఎంతో ఉపయోగపడతాయని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన చిప్పగిరిలో రూ.28లక్షల20వేలతో నిర్మించిన నూతన గ్రంధాలయ భవనాన్ని గ్రామ సర్పంచ్ దాసరి గోవిందరాజులు అధ్యక్షతన ఎమ్మెల్యే విరుపాక్షి చేతుల మీదుగా రిబ్బన్‌కట్ చేసి ప్రారంభం చేశారు. గ్రంధాలయ అధికారి అబ్దుల్ రసూల్, ఎంపిపి జూటూరు హేమలతల ఆద్వర్యంలో ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. ముందుగా శిలాఫలకాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ గ్రంధాలయాలు జ్ఞాన సంపదను పెంపొందించుకునేందుకు, గ్రామంలోని ప్రతివిద్యార్థికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. గ్రంధాలయాల ద్వారా జ్ఞాన సంపదను పెంచుకోవచ్చని కొనియాడారు. ధనంతో సాధించలేనిది జ్ఞానంతో సాధించవచ్చు అన్నారు. చిప్పగిరిలో నూతన గ్రంధాలయాన్ని ప్రారంభించడం తనకు సంతోషకరంగా ఉందన్నారు. ఎందుకంటే తన సొంత గ్రామమని దీంతో అభివృద్ధికి కూడా తాను సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. గ్రంధాలయ అధికారి రసూల్ మంచిగా విధులు నిర్వహించి గ్రంధాలయం పేరు నిలబెట్టి, మంచి మంచి పుస్తకాలు, న్యూస్ పేపర్లు తెప్పించి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ కార్యదర్శి ప్రకాష్, జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ, మండల ఎంఈఓ సావిత్రి, ఇంజనీర్ మహేష్, చిప్పగిరి మండల కన్వినర్ దేగులపాడు మారయ్య, మాజీ సొసైటీ చైర్మన్ దేగులపాడు



మల్లికార్జున, ఉప సర్పంచ్ పెద్దపెద్దయ్య, వీఆర్‌పిఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు మొలగవల్లి రామాంజనేయులు, వీఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు లోకనాథ్, వైసిపి నాయకులు, మాజీ ఎంపిటిసి సభ్యులు మల్లికార్జున, చిప్పగిరి ధర్మేంద్ర, నాగేంద్ర, సైనాపతి, రామదుర్గం, వీరప్ప, కుందనగుర్తి నాగప్ప, కుందనగుర్తి శేఖర్, చంద్ర, కొండ పెద్దన్న, ఉపాధ్యాయులు, రంగ నాయకులు, చిప్పగిరి జడ్‌పిహెచ్ స్కూల్ విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇదేం కక్కుర్తి సారో..!

**- యాడ్స్ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న ఓ అధికారి**
**- ఇదేం పద్దతి అని అడిగితే 'మా ఆఫీసు మా ఇష్టం'**
**ఆదోని, సెప్టెంబరు 27, (ప్రభాతవార్త**
ప్రభుత్వ ఉద్యోగికి ప్రభుత్వం నుంచి ప్రతినెల జీతాలను ప్రభుత్వం అందచేస్తుంది. కానీ కొందరు అధికారులు మాత్రం ప్రభుత్వం ఇచ్చే జీతం చాలదేమో అని అడ్డదారులలో సంపాదన కోసం కొందరు అధికారులు ముడుపులు తీసుకుని సహజంగా చాలామంది ఉద్యోగులు కక్కుర్తిపడి ఏసిబి వలలో చిక్కుకున్న సంఘటనలు కూడా ఉన్నాయి. అయితే ఓ ప్రభుత్వ ఉద్యోగి మాత్రం రూట్ మార్చి కింది స్థాయి అధికారులతో యాడ్స్ పేరుతో డబ్బులు వసూలు చేసినట్లు సమాచారం. ఇదే విషయమై ఆ అధికారిని అడుగగా ఇది మా ఆఫీస్ మా ఇష్టం మీకెందుకు అంటున్నారు. అధికారి ఈ విధంగా డబ్బులు వసూలు చేయడం వల్ల ఈ ఆఫీస్‌కే కాకుండ వారిపైస్థాయి అధికారులకు కూడా మచ్చ పడుతుందని ప్రజా సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి అధికారిపై పైస్థాయి అధికారులు చొరవ చూపి చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డబ్బులిస్తేనే టిసి



**పత్తికొండ, సెప్టెంబరు 27, (ప్రభాతవార్త**
ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సిబ్బంది డబ్బులిస్తేనే టిసి ఇస్తామని అంటున్నారని 2020అకాడమిక్ ఇయర్‌లో బిఏ గ్రూప్‌లో చదువుతున్న విద్యార్థులు అహ్మద్ హుస్సేన్, గిరి భాషలు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం వారు మాట్లాడుతూ మా టిసి మాకు ఇవ్వండి అని అడిగితే డబ్బులు ఇస్తే టిసి ఇస్తామని చెబుతున్నారన్నారు. కళాశాల కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా ఎవ్వరు పట్టించుకోవడం లేదని రూ.13వేలు కట్టి టిసి తీసుకెళ్లండి అని చెబుతున్నారని వాపోయారు. ఇలా అయితే తాము పై చదువులు ఎలా చదవాలని విద్యార్థులు మండిపడుతున్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టిసి తీసుకునేందుకు డబ్బులు ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించారు. ఇది ప్రభుత్వ డిగ్రీ కళాశాలనా..లేదా ప్రైవేటు డిగ్రీ కళాశాలనా అని అన్నారు. ఇప్పటికైనా మా టిసి మాకు ఇవ్వాలని వారు కోరారు.

## హెల్మెంట్ ధరించండి.. రోడ్డు ప్రమాదాలను నివారించండి

**ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగ్గా అధికారుల నిబంధనలు పాటించాలి**
**ఆత్మకూరు, సెప్టెంబర్27, (ప్రభాతవార్త):**



ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగ్గా పోలీసు అధికారుల నిబంధనలు పాటించాలని ఆత్మకూరు డిఎస్పీ ఆర్.రామాంజి నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ పరిధిలో ప్రతి ద్విచక్ర వాహనదారులు హెల్మెంట్ ధరించి రోడ్డు ప్రమాదాలను నివారించే విదంగా యువత అవగాహన కల్పించుకోవడంలో ముందుకు రావాలని వివరించారు. నేడు ప్రమాదాలు అధికమవుతూ ఎక్కువశాతం ద్విచక్రవాహనదారులు వివిద రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోవడంతో తమ కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని గుర్తుచేశారు. అతివేగం ప్రమాదానికి ప్రమాదం అంటూ వివరించారు. ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పని సరిగ్గా లైసెన్సు, హెల్మెంట్ వాహనానికి సంబందించిన పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. లేని పక్షంలో చట్టపరంగా జరిమాన విదించక తప్పదని హెచ్చరించారు. త్వరలోనే పోలీసు సబ్ డివిజన్ పరిధిలో ప్రతిరోజు ద్విచక్ర వాహనదారులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టే విదంగా పోలీసుశాక ప్రతి చొరవ తీసుకుంటుందని అన్నారు. ముఖ్యంగా యువత చిన్న వయస్సులోనే ద్విచక్ర వాహనాలు నడుపుతూ రోడ్డులమీద కనిపిస్తే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మద్యం సేవించి ద్విచక్రవాహనలు నడుపుతూ పట్టుబడతే జరిమాన విదిస్తామన్నారు. అతివేగంగా ర్యాస్ డ్రైవింగ్ చేస్తూ ప్రజల ముంగిట విన్యాసాలు చేయాలని చూస్తే అలాంటి వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తామని హెచ్చరించారు. సెల్‌పోన్‌లు మాట్లాడుతూ పట్టుబడితే మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. పోలీసు సబ్ డివిజన్ పరిధిలో ఆసాంఘిక కార్యక్రమాలకు పాల్పడి శాంతి భద్రతాలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారిపైనైన చర్యలు తీసుకుంటామని వివరించారు.

## శ్రీశైలదేవస్థానం నూతన ఈఈ గా భాధ్యతల స్వీకరణ

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్27, (ప్రభాతవార్త**



శ్రీశైలదేవస్థానం నూతన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా యం.నరసింహారెడ్డి శుక్రవారంనాడు కార్యలయం లో భాధ్యతలను స్వీకరించారు. ఈయన శ్రీవీర వెంకట సత్యనారయణ స్వామివారి అన్నవరం దేవస్థానంలో విధులను నిర్వర్తిను రాష్ట్ర ప్రభుత్వం, దేవదాయశాఖ చెపట్టిన బదిలీల్లో బాగంగా శ్రీశైలంకు బదిలీ కావడం జరిగింది. అదే విధంగా శ్రీశైలదేవస్థానంలో ఈఈగా విధులను నిర్వర్తించిన వి.రామకృష్ణ బదిలీల్లో భాగంగా శ్రీవీర వెంకట సత్యనారయణ స్వామి అన్నవరం దేవస్థానంకు బదిలీ కావడం జరిగింది. ఈక్రమంలో శ్రీశైలదేవస్థానంలో నూతనంగా భాధ్యతలు స్వీకరించిన ఈఈ మాట్లడుతూ గతంలో శ్రీశైలదేవస్థానంలో తాను డిప్యూటి ఈఈగా విధులను నిర్వర్తించి ఈఈ ప్రమెషన్‌పై అన్నవరం దేవస్థానంకు బదిలీ కావడం జరిగిందన్నారు. భక్తుల సౌకర్యాల కల్పనపై, క్షేత్రంలో జరగవలసిన అభివృద్ధి పనులపై దేవస్థానం కార్యనిర్వహణాదికారి అదేశాలు, సూచనలు మేరకు శ్రద్ద కనబరచి విధులను నిర్వర్తించడం జరుగుతుందని వ్యాక్య నించారు. ఇంజినీరింగ్ విభాగంలో విధులను నిర్వర్తించే అధికారులందరిని కలుపుకోని సమన్వయంతో పనులను వేగవంతం చేయడం జరుగుతుందని చెప్పారు. శ్రీశైలభ్రమరాంబా, మల్లికార్జునస్వామివార్ల సన్నిదిలో ఈఈగా విధులను నిర్వర్తించడం వారి అనుగ్రహం ఉండడంతోనే ఈ అవకాశం లబించిందని తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.

## ప్రతిభ గల విద్యార్థులకు పతకాలు అందజేత

**- చదువులో రాణించే వారికి మంచి భవిష్యత్ ఉంటుంది**
**- ఐఆర్ఎస్ అధికారి సమీర్‌రాజా**




**ఆదోనిలీగల్, సెప్టెంబర్27, (ప్రభాతవార్త);** పదో తరగతి, ఇంటర్, డిగ్రి, పీజీ, బీఈడీ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్‌లో ఉత్తమ మార్కులు సాధించిన 54 మంది విద్యార్థులకు బంగారు పతకాలను, సర్టిఫికెట్లను అందజేసినట్లు ఐఆర్ఎస్ అధికారి సమీర్‌రాజా తెలిపారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక మహాయోగి లక్ష్మమ్మవ్వ కో ఆపరేటివ్ బ్యాంకు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి చేతులమీదుగా విద్యార్థులకు సర్టిఫికెట్లను బంగారు పతకాలను అందించారు. ఈ సందర్భంగా ఐఆర్ఎస్ అధికారి, ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ చదువులో రాణించే వారికి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమన్నారు. ప్రతిభ గల విద్యార్థులను మరింతగా ప్రోత్సహించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆపరేటివ్ అధికారి రామాంజనేయులు, మజీ ఎమ్మెల్యే రాచోటి రామయ్య, చైర్మన్ రాచోటి సుబ్బయ్య, బ్యాంకు డైరెక్టర్లు, సీఈఓ మురళీ పాలొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా మూడవ విడత మొబైల్ రికవరీ మేళా

**-జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా**
**నంద్యాల, సెప్టెంబర్ 27, (ప్రభాతవార్త):**




నంద్యాల జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఇప్పటి వరకు 2426 మొబైల్ పోన్లను రికవరీ చేయడం జరిగిందని వాటి విలువ రూ.4,82,65,429 లని వాటిని పోగొట్టుకున్న వారికి అందజేశామని జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా తెలిపారు. ఆంధ్రప్రదేశ్ డిజిపి ద్వారకా తిరుమలరావు ఆదేశాల మేరకు కర్నూలు రేంజ్ డిఐజి కోయప్రవీణ్ పర్యవేక్షణలో మొబైల్ ఫోన్లు రికవరీ చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. మొబైల్ పోన్లను మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక, గోవా తెలంగాణా మొదలగు రాష్ట్రాల నుండి మరియు ఏపిలో విశాఖపట్నం, తూర్పుగోదావరి, నెల్లూరు, గుంటూరు, కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల నుండి రికవరీ చేసి భాధితులకు అందజేశామన్నారు. ప్రతి ఒక్క మొబైల్ వినియోగదారుడు సిఫ్ఐఆర్ పోర్టల్ గురించి తెలుసుకొని దానిలో కూడా ఫిర్యాదు చేసినచో పోలీసు వారు మీ మొబైలును మీకు తిరిగి తెప్పించ గలరని ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమంలో నంద్యాల టౌన్ డియస్పీ యుగంధర్‌బాబు, ఏఆర్ డియస్పీ శ్రీనువాసులు, సి.ఐ.లు ప్రియతంరెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఇస్మాయిల్, ఆదినారాయణ, ఆర్ఐ శ్రీనువాసులు తదితరులు పాల్గొన్నారు.

## గోనెగండ్ల హెడ్ కానిస్టేబుల్‌కు ఎస్పీ ప్రశంశాపత్రం

**గోనెగండ్ల సెప్టెంబరు 27 (ప్రభాతవార్త**




గురురాఘవేంద్ర పంప్‌హౌస్ మోటర్స్ దొంగతనం కేసును చేధించడంలో ప్రతిభ కనపరచి దొంగలను పట్టుకున్న గోనెగండ్ల హెడ్‌కానిస్టేబుల్ దేవారాజుకు జిల్లా ఎస్పీ బింధుమాధవ్ ప్రశంశించారు. అనంతరం ప్రశంశాపత్రంను అందజేశారు. కర్నూలు పట్టణం ఎస్పీ కార్యాలయం నందు జరిగిన నేరసమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రతిభ కనపరిచిన పోలీస్ సిబ్బందికి ప్రశంశా పత్రంలు అందజేశారు. అందులో బాగంగా గోనెగండ్ల హెడ్‌కానిస్టేబుల్‌కు ప్రశంశాపత్రాన్ని ఎస్పీ అందజేశారు. ఈ సందర్బంగా దేవారాజు మాట్లాడుతూ ఎస్పీ ప్రశంశాపత్రం తనకు మరింత బాధ్యతను గుర్తు చేసిందని అన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన నగరపాలక అదనపు కమిషనర్

**కర్నూలు మున్సిపల్, సెప్టెంబర్ 27, (ప్రభాతవార్త:**



నగర పాలక సంస్థ అదనపు కమిషనర్‌గా ఆర్‌జివి కృష్ణ శుక్రవారం బాధ్యతలు స్వీకరిం చారు. అనంతరం నగర మేయర్ బివై రామయ్యను ఆయన చాంబర్‌లో కలిశారు. అలాగే మేయర్‌ను ఎస్ఈజి రాజశేఖర్, ఎంఈ సత్యనారాయణ, డిఈఈ మనోహర్‌రెడ్డిలు కలిశారు. కార్యక్ర మంలో మేనేజరు చిన్నరాముడు, ఆర్వో ఇజ్రాయేలు, సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ పాల్గొన్నారు.

## నందవరం శ్రీ చౌడేశ్వరిదేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనాలని.. మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డికి ఆహ్వానం

**బనగానపల్లె రూరల్, సెప్టెంబర్27, (ప్రభాతవార్త:**
బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయం నందు అక్టోబర్ 3వ తేది నుండి 12వ తేది వరకు అమ్మవారికి వైభవంగా దసరా నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారిణి జి.కామేశ్వరమ్మ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆలయ ఈవోతోపాటు నందవరం శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డిలు పట్టణంలోని రాష్ట్ర ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిసి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనాలని ఆహ్వానపత్రికను అందజేశారు. అనంతరం మంత్రిని గజమాలవేసి, శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ప్రదీప్ కుమార్ తదితరులు ఉన్నారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

**వెల్దుర్తి, సెప్టెంబర్27, (ప్రభాతవార్త**
మండలంలోని రామళ్లకోట గ్రామంలో రైతు కలుగోట్ల బోయ హనుమంతు(43)అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. కుటుంబసభ్యుల వివరాల మేరకు తనకున్న 4 ఎకరాల స్వంత పొలంతో పాటు మరో6 ఎకరాల వ్యవసాయ భూమని కౌలుకు తీసుకొని పంటలు సాగుచేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవారు. అయితే సకాలంలో వానలు కురవక, అరకొరగా పండిన పంటకు సరైన గిట్టుబాటు ధర రాకపోవడంతో పంటల కోసం చేసిన అప్పులు దాదాపు రూ.8లక్షల రుపాయలకు చేరుకున్నాయి. దీంతో ఆ అప్పులు ఎలా తీర్చాలో అని దిగులు చెందుతూ జీవితంపై విరక్తి చెంది ఈనెల24న తన ఇంట్లోని మిద్దెపైకి ఎక్కి పురుగుల మందు సేవించి అపస్మారక స్థితిలోకి చేరుకున్నారు. ఇది గమనించిన ఆ రైతు భార్య రామేశ్వరి బంధువుల సహాయంతో అతన్ని వైద్యసేవలకై వెల్దుర్తి సిహెచ్‌సికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం డాక్టర్ల సూచనల మేరకు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ కోలుకోలేక శుక్రవారం రైతు బోయ హనుమంతు మరణించినట్లు భార్య రామేశ్వరి వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. భార్య ఫిర్యాదు మేరకు వెల్దుర్తి ఎస్సై అశోక్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఆ రైతు కుటుంబాన్ని ప్రభుత్వం, అధికారులు ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. ఇతనికి భార్యతో పాటు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**– డీఎంఅండ్‌హెచ్‌వో**
**గోనెగండ్ల సెప్టెంబరు 27 (ప్రభాతవార్త**
డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎంఅండ్‌హెచ్‌వో భాస్కర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వేముగోడు, హెచ్ కైరవాడి గ్రామాలలో ఆయన పర్యటించారు. ఆయా గ్రామాలలో వీదుల్లో మురుగు నీరు నిలువవలను చూసి ఆయన అగ్రహం వ్యక్తం చేశారు. వీదుల్లో ఉన్న మురుగునీటిని తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. రెండు గ్రామాలలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలను డీఎంఅండ్‌హెచ్‌వో భాస్కర్ పరిశీలించారు. రోగులకు జ్వరం, దగ్గు, జలుబు, ఇతర వ్యాధులు ఉన్నవారికి ఉచితంగా మందులను అందజేశారు. దోమలు పెరగడం ద్వార మలేరియా, డెంగ్యూ, చికెన్‌గూన్యా వ్యాధులు ప్రభలుతాయాని ఆయన తెలిపారు. గత వారం రోజులలో మండలంలోని హెచ్ కైరవాడి,, చిన్నమవీరిడు, వేముగోడు గ్రామాలలో నాలుగు డెంగూ్య కేసులు నమోదు అయ్యాయి. దీంతో జిల్లా వైద్యఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. దీంతో వైద్య సిబ్బంది శుక్రవారం ఈ గ్రామాలలో నీరు నిలువ ఉన్న చోట ఆయిల్ బాయిల్, ఎంఎల్ ఆయిల్ స్ప్రెయింగ్ చేయించారు. డెంగ్యూ వ్యాధి సోకిన వారి ఇండ్లలో దోమలు ప్రభలకుండా మందును పిచికారి చేశారు. అలాగే వీదిలోని వారికి రక్త పరీక్షలు నిర్వహించారు. అలాగే వ్యాధి గ్రస్తుల ఇండ్ల పరిసరాలలో దోమలు ప్రభలకుండా పెరిత్రియం ద్రావణంను పిచికారి చేయించారు. గ్రామంలోని పలు వీదులలో మురుగునీరు నిలువ ఉన్న ప్రాంతంలో దోమలు నివారణ మందును పిచికారి చేశారు. గ్రామంలో ఎవరైనా అనారోగ్యంతో ఉన్నట్లు తెలిస్తే వెంటనే గోనెగండ్ల ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని వైద్యసిబ్బంది గ్రామస్థులకు సూచించారు. ప్రతి ఇంటికి ఆశా వర్కర్లు వెళ్లి లార్వా పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ మలేరియా అధికారి సాయిబాబా, వైదులు డా.కర్తీక్, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## చెడు అలవాట్లకు బానిసలు కావొద్దు

**ఆలూరు రూరల్, సెప్టెంబర్27, (ప్రభాతవార్త):**
విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని వాటికి బానిసలు కాకూడదని ఆలూరు సీఐ శ్రీనివాస నాయక్ సూచించారు. శుక్రవారం ఆలూరులోని మోడల్ స్కూల్‌లో మాదకద్రవ్యాల వల్ల కలిగే అనార్థాలు, ట్రాఫిక్ నిబంధనల పై సీఐ శ్రీనివాస నాయక్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు బానిసలై ఎంతో మంది యువతీ యువకులు జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అలాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఉన్నత విద్యను అభ్యసించి ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలకు గురికాకుండా చూసుకోవాలన్నారు.




ముఖ్యంగా విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని అలాంటి వాటికి పాల్పడితే కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ రాఘవరావు, వైస్ ప్రిన్సిపాల్ వీరేష్, ఎస్ఐ నరసింహులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చేయాల్సిన అపచారాన్ని చేసిన జగన్ కాలినడకన కొండెక్కేందుకు పూనుకోవడం మరేపాపం చేయడానికో..!

**-టిడిపి జిల్లా అధ్యక్షులు పి తిక్కారెడ్డి**
**కర్నూలు సెప్టెంబర్ 27, (ప్రభాతవార్త:**
యావత్ ప్రపంచంలోనే పేరుగాంచిన తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారు కలియుగ దైవం అలాంటి స్వామివారి లడ్డు ప్రసాదం తయారిలో వాడే నెయ్యిలో కాసులకు కక్కుర్తిపడి కల్తీకి కారకుడైన వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి కల్తీకి పాల్పడడం క్షమించరాని నేరమని చేయాల్సిన అపచారాలన్ని చేసి జగన్ కాలినడికన కొండక్కేందుకు పూనుకోవడాన్ని మరేపాపం చేయడానికని టిడిపి జిల్లా అధ్యక్షులు పి తిక్కారెడ్డి జగన్‌రెడ్డిని సూటిగా ప్రశ్నించారు. గురువారం టిడిపి జిల్లా పార్టీ కార్యాలయంలో నాయకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, అకేపోగు ప్రభాకర్, వీరభద్రగౌడ్‌లతో కలిసి ఏర్పాటు చేసిన పత్రికా మీడియా ప్రతినిధుల సమావేశంలో



మాట్లాడుతూ జగన్ గత ఐదు సంవత్సరాల కాలంలో చేసిన తప్పులను ఎత్తిచూపారు. అవినీతి కేసుల్లో 16 నెలలు జైలులో గడిపి ఇప్పటికి బెయిల్‌పై బయట ఉన్న నీవు వాయిదాలకు కూడ హాజరుకాని నీవు రేపుమాపో జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. మంచి ప్రభుత్వం గురించి మాట్లాడుతూ భారతదేశమంతా ఏపీ వైపు చుస్తుందని గత ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో జగన్ నిరంకుశ పాలనకు ప్రజలు చరమగీతం పాడించి టిడిపి, జనసేన, బిజెపి కూటమికి పట్టం కట్టారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు ఎస్ చంద్రశేఖర్, సోమిశెట్టి నవీన్, మహేష్‌గౌడ్, పి హనుమంతరావు చౌదరి, సత్రం రామకృష్ణుడు, డి జేమ్స్, ఎస్ ముంతాజ్, పద్మలతారెడ్డి, అఖీల్ తదితరులు పాల్గొన్నారు.